RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :226 సోమవారం , డిసెంబర్ 8, 2025, పేజీలు -20 వెల :5/-

## ప్రతి ఇంటికి వెలుగు ప్రతి గుండెల్లో చెప్పలేని ఆనందం

## అంటున్న సంగీతం శ్రీనివాస్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో ఎన్నేళ్లుగా ప్రజలను అల్లాడించిన కరెంట్ బిల్లుల భారం నెలాఖరుకు ఎలా చెల్లించాలా అనే ఆలోచనతో గడిపిన రోజులు. ఇవన్నీ ఒకప్పటి మాట కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత కరెంటు పథకం రాష్ట్రంలోని కోట్లాది కుటుంబాల్లో ఆశాకిరణంగా మారింది. వెలుగులు మాత్రమే కాదు. ప్రజల మనసుల్లో కొత్త ఉత్సాహం, సంతోషం, ఉపశమనం వెల్లివిరుస్తోంది. ఇన్ని సంవత్సరాలు బిల్లుల భారంతో ఇబ్బందులు పడిన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు రాష్ట్రం నలుమూలల నుంచి ఇది నిజమైన ప్రజా ప్రభుత్వం ఉచిత కరెంటు చేసిన ఉపకారం మరచిపోలేం ఒక్క నిర?యంతో ప్రజల జీవనంలో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసల హోరు ఎక్కడ చూసినా వినిపిస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు.

## నిన్నటి వరకు ఒక లెక్క..

## గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటికి అంటే.. డిసెంబర్ 07వ తేదీకి సరిగ్గా రెండేళ్లు పూర్తవుతోంది. ఇదే సమయంలో.. ఫ్యూచర్ సిటీ వేదికగా తెలంగాణ రైజింగ్ సమ్మిట్ డిసెంబర్ 8వ తేదీన ప్రారంభకానుంది. అలాంటి వేళ సీఎం రేవంత్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా ఆదివారం స్పందించారు. జాతి కోసం.. జనహితం కోసం.. గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలన్నారు. గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలని పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం ఆ ధైర్యం ఇచ్చి.. తమ ఓటుతో గెలుపు సంకల్పం ఇచ్చి.. నిండు మనసుతో ఆశీర్వదించిన తెలంగాణ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అవనిపై తెలంగాణను -మిగతా2లో



## సంక్షోభం వేళ ఇండిగో కీలక ప్రకటన..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సంక్షోభం వేళ సర్వీసుల పునరుద్ధరణపై ఇండిగో కీలక ప్రకటన చేసింది. మరో 10 రోజుల్లో సర్వీసులన్నీ పునరుద్ధరిస్తామని ఇండిగో వెల్లడించింది. సంక్షోభం నుంచి మరో కొద్దిరోజుల్లో బయటపడతామని, ఎప్పటిలాగే సర్వీసులను ప్రయాణికులకు అందించేందుకు క ృషి చేస్తున్నట్లు తెలిపింది.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రభుత్వానికి విజయోత్సవాలు జరుపుకునే హక్కు ఎక్కడిది? అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసింది. నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.4 వేలు ఏవి? రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ లో బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి ఎంత కేటాయించారు? - బీజేపీ ఎంపీ డీకే అరుణ

## 9న ఘనంగా 'విజయ్ దివస్' వేడుకలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ దీక్ష ఫలించిన డిసెంబర్ 9న రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా 'విజయ్ దివస్' వేడుకలు నిర్వహించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలోనూ సంబరాలు చేపట్టాలన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కేసీఆర్ 2009, నవంబర్ 29న నిరాహార దీక్ష చేపట్టారు.ఈ క్రమంలోనే డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ దీక్ష ఫలించిన రోజున రాష్ట్ర వ్యాప్తంగా 'విజయ్ దివస్' పేరుతో పండుగలా జరుపుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## హిందూ దేవుళ్లపై రేవంత్‌రెడ్డికి ఎందుకంత కోపం.. ఎంపీ అరవింద్ ఫైర్

### తెలంగాణలో 793 మంది రైతుల ఆత్మహత్య..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఆదివారం ఢిల్లీ వేదికగా ఆయన మీడియాతో మాట్లాడారు. రెండేళ్లు పూర్తి చేసుకున్నందుకు కాంగ్రెస్, రేవంత్‌రెడ్డికి కంగ్రాట్యులేషన్స్ తెలిపారు. ఈ రెండు సంవత్సరాల్లో బాగా సంపాదించుకున్నారని ఆరోపణలు చేశారు. చాలా పద్ధతిగా అవినీతి రేవంత్ బంధువులు బాగా సంపాదించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రజా వంచనజరిగిందని, -మిగతా2లో

## హైదరాబాద్‌లోని పలు రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్‌లోని పలు రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ఫ్యూచర్ సిటీ ప్రధాన రహదారికి రతన్ టాటా పేరు పెట్టనుండగా..US కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ ఎవెన్యూగా నామకరణం చేయనున్నారు. ఇక గూగుల్ స్ట్రీట్ పేరుతో ఒక రహదారికి పేరు పెట్టనుండగా.. మైక్రోసాఫ్ట్ రోడ్, విప్రో జంక్షన్ల పేర్లను పరిశీలిస్తున్నారు. వీటి పేర్లపై కేంద్ర రేవంత్ సర్కార్ ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావడం, గ్లోబల్ సమ్మిట్‌కు సిద్ధమైన క్రమంలో ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ బ్రాండ్‌ను పెంచడం, ప్రముఖులను గౌరవించడంలో భాగంగానే నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. విదేశాంగ శాఖకు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాయనుంది. అలాగే అమెరికా రాయబార కార్యాలయానికి లేఖ రాయాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. -మిగతా2లో

## సీఎంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డి

వివరాలు2లో

## కాంగ్రెస్‌తోనే గ్రామాభివృద్ధి



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్‌ముదిరాజ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎ న్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామ ని గతంలో ఎన్నడూ లేని అభివృద్ధిని చూస్తు న్నామని డీసీసీ అధ్యక్షుడు సంజీవ్‌ముదిరాజ్ అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపించుకుంటే గ్రా మాలు అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశా రు.ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో -మిగతా2లో

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు హరీశ్‌రావు కీలక లేఖ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. అయితే, ఈ రెండేళ్లలో అసెంబ్లీ నిర్వాహణలో చోటుచేసుకున్న తీవ్రమైన వైఫల్యాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పీకర్‌కు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు కీలక



అంశాలను ప్రస్తావించారు. అసెంబ్లీ ప్రతిష్ఠను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటంలో జరుగుతున్న పొరపాట్లను ఆ లేఖలో మిగతా2లో

## ప్రజాపాలన అందించడమే లక్ష్యం



- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సుస్థిర పాలన అందించే లక్ష్యంతో కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మినోనిపల్లి గ్రామంలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలపర్చిన అభ్యర్థి ముడావత్ శారదకు మద్దతుగా నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుచేస్తూ ప్రజాపాలన అందిస్తున్నామన్నారు. -మిగతా2లో

## డ్రోన్ దాడి..79 మంది మృతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సుడాన్‌లో ఆర్మీ, రెబల్స్(పారా మిలిటరీ) మధ్య ఆధిపత్య పోరులో వేలాది మంది అమాయకులు చనిపోతున్నారు. తాజాగా ఆర్మీ కంట్రోల్‌లో ఉన్న కలోగిపై రెబల్స్ చేసిన డ్రోన్ దాడిలో 79 మంది మరణించారు. వీరిలో 43 మంది చిన్న పిల్లలు ఉన్నారు. మరో 38 మంది గాయపడ్డారు. రెబల్స్ తొలుత కిండర్‌గార్టెన్(స్కూల్), ఆస్పత్రిపై దాడి చేశారు. పిల్లలను రక్షించేందుకు బలగాలు ప్రయత్నిస్తుండగా మళ్లీ అటాక్ చేసినట్లు అధికారులు తెలిపారు.

## హవాయిలో పేలిన అగ్నిపర్వతం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హవాయిలోని కిలౌయా అగ్నిపర్వతం మరోసారి విస్ఫోటనం చెందింది. అగ్నిపర్వతం నుంచి భారీ ఎత్తున లావా ఎగిసిపడుతోంది. 100 అడుగుల ఎత్తు వరకు లావా చిమ్ముతోంది. ప్రపంచంలో అత్యంత క్రియాశీల అగ్నిపర్వతాలలో ఒకటైన కిలౌయా విస్ఫోటనం.. ఏడాది క్రితం (2024 డిసెంబర్ 23న ప్రారంభమైంది. ఇప్పటి వరకు కిలోవేయ అగ్నిపర్వతం 38 సార్లు బద్దలైంది. ఉత్తర వాయువ్య భాగం నుంచి ప్రస్తుతం సుమారు 50-100 అడుగులు(15-30 మీటర్లు) ఎత్తులో నిరంతర లావా ఎగిసిపడతోందని యూఎస్ జియోలాజికల్ సర్వీసెస్ హవాయియన్ వల్కానో అబ్జర్వేటరీ ఒక ప్రకటనలో వెల్లడించింది.

## హిందూ దేవుళ్లపై రేవంత్‌రెడ్డికి ఎందుకంత కోపం..

అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రజా వంచన చేసిందని ఆక్షేపించారు. ఇచ్చిన ఒక్క హామీని కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు ఎంపీ అరవింద్. తెలంగాణలో 793 మంది రైతుల ఆత్మహత్య.. తెలంగాణలో ఇప్పుడు నిరుద్యోగ సమస్యతో పాటు.. ఉద్యోగుల సమస్య కూడా ఉందని తెలిపారు. హిందూ దేవుళ్లపై రేవంత్‌రెడ్డికి ఎందుకంత కోపమని నిలదీశారు. కాంగ్రెస్ అంటే ముస్లింలని రేవంత్‌రెడ్డి అన్నారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు జైల్లో వేయడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్‌రెడ్డి లిల్లీపుట్‌లాగా ఉన్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో 793 మంది రైతులు రెండు సంవత్సరాల్లో ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో అన్నదాతపై లక్షకు పైగా అప్పు ఉందని వివరించారు. రైతు రుణమాఫీ చేయలేదని, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు ఎంపీ అరవింద్. బేధాభిప్రాయాలు లేవు.. బీజేపీ నేతల మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని స్పష్టం చేశారు. తాము అంతా ఒక్కటేనని.. తమ పార్టీ నేతల మధ్య సఖ్యత ఉందని క్లారిటీ ఇచ్చారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావుకు, తనకు మంచి సన్నిహితం ఉందని వివరించారు. రామచంద్రరావు తనకు పెద్దన్న లాంటి వారని, ఆయన అధ్యక్షతన రాష్ట్రంలో పార్టీ బలపడుతోందని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో తాము అధికారంలోకి వస్తామని ఎంపీ ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు.

## సీఎంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డి

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి నేటికి రెండేళ్లు పూర్తయ్యాయి. డిసెంబర్ 7, 2023న ఆయన సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాలకు ఎన్నికలు జరగ్గా కాంగ్రెస్ 64 సీట్లతో విజయం సాధించింది. 1969లో జన్మించిన రేవంత్ రెడ్డి 2006లో జడ్పీటీసీ సభ్యుడిగా గెలిచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచారు. 2021లో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి కాంగ్రెస్‌ను రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాభివృద్ధి

**-మొదటి పేజీ తరువాయి:** విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించుకోవాలని, ఎవరు గెలిస్తే ఊరు అభివృద్ధి చెం దుతుందో ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరా రు. బలవంతంగా ఎక్కడా ఏకగ్రీవాల కోసం కాంగ్రెస్ వేలం పాట, బెదిరింపులకు పాల్పడ టం లేదని, ప్రతిపక్షాలు చేస్తున్న పుకార్లను ప్ర జలు నమ్మవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ త రపున జనరల్ స్థానాల్లో కూడా బీసీలకు టికెట్ ఇచ్చి పోటీ చేయిస్తుందన్నారు. రానున్న మూడే ళ్ల కాలంలో పెద్ద ఎత్తున గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందని ప్రజలు ఆలోచించాలన్నారు. నా యకులు జహీర్‌అక్తర్, చంద్రకుమార్‌గౌడ్, వ సంత, సీజే బెనహర్, లింగంనాయక్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఫయాజ్, అజ్మ త్‌అలీ, అవేజ్, రాములుయాదవ్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన అందించడమే లక్ష్యం

**-మొదటి పేజీ తరువాయి:** గ్రామాలలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ముందుకుసాగుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థులు గ్రామాలలో సర్పంచ్‌లుగా గెలిస్తే అభివృద్ధి మరింత ముందుకుసాగుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని విద్యుత్, రోడ్డు వంటి ప్రధాన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నారాయణరెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంచంద్రారెడ్డి, నాయకులు హరికిషన్‌నాయక్, శ్రీధర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## లైంగికదాడి కేసు..న్యూజిలాండ్‌లో భారతీయుడికి ఏడేళ్ల జైలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** న్యూజిలాండ్‌లో భారత సంతతికి చెందిన సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్‌కి ఏడేళ్లు జైలు శిక్ష పడింది. ఇతడు 2023లో ఓ మైనర్‌పై లైంగికదాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు రుజువు కావడంతో అధికారులు జైలుశిక్ష విధించారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్ గత 11 ఏళ్లుగా న్యూజిలాండ్‌లో ఉంటూ క్యాబ్ నడుపుతున్నాడు. 2023లో ఒక రోజు రాత్రి మైనర్ ప్రయాణికురాలు క్యాబ్‌ను బుక్ చేసుకుంది. ఈ క్రమంలో సత్వీందర్ సింగ్ జీపీఎస్‌ను ఆఫ్ చేసి.. కారును మార్గం మళ్లించాడు. అక్కడ మైనర్‌పై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత బాధితురాలిని ఆమె స్నేహితుల ఇంటి దగ్గర వదిలేశాడు. సీసీ కెమరాల ఆధారంగా సత్వీందర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుపై తాజాగా అక్కడి న్యాయస్థానం విచారణ జరిపి.. ఏడేళ్లకుపైగా జైలుశిక్ష విధించింది.

# నిన్నటి వరకు ఒక లెక్క.. గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

**-మొదటి పేజీ తరువాయి:** అవనిపై తెలంగాణను శిఖరాగ్రాన నిలిపేందుకు శ్రమిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశామన్నారు. రుణమాఫీతో రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచామని స్పష్టం చేశారు. బలహీనవర్గాల ఆకాంక్షలను కులగణనతో కొత్త మలుపు తిప్పామని ధీమా వ్యక్తం చేశారు. వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమాన్ని సార్థకత చేశామని గుర్తు చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణం సహా.. స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నిన్నటి వరకు ఒక లెక్క.. గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరోలెక్క అని సీఎం రేవంత్ వెల్లడించారు. సోమవారం నుంచి రెండు రోజులపాటు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనుంది. ఈ సమ్మిట్‌ను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించనున్నారు. సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ అంశాలపై 27 సెషన్లలో చర్చలు జరగనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు హైదరాబాద్‌కు తరలిరానున్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ పరిసర ప్రాంతాల్లో దాదాపు 6 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్ 14 నుంచి గ్లోబల్ సమ్మిట్ వేదిక వరకు భారీగా పోలీసులు మోహరించారు. 2023 నవంబర్‌లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఓటర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దాంతో పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు ఫుల్ స్టాప్ పడింది. దీంతో అదే ఏడాది డిసెంబర్ 7వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. నేటితో ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తి కానుంది.

# హైదరాబాద్‌లోని పలు రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు

**-మొదటి పేజీ తరువాయి:** రేవంత్ సర్కార్ ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావడం, గ్లోబల్ సమ్మిట్‌కు సిద్దమైన క్రమంలో ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ బ్రాండ్‌ను పెంచడం, ప్రముఖులను గౌరవించడంలో భాగంగానే నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం నుంచి ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో 44కు పైగా దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరుకానున్నాని తెలుస్తోంది. అంతర్జాతీయంగా పేరొందిన కంపెనీల నుంచి అనేకమంది ప్రతినిధులు ఈ సమ్మిట్ లో పాల్గొంటున్నారు. అమెరికా నుంచే 46 మంది వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది.ఈ సమ్మిట్‌లో నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, ట్రంప్ మీడియా-టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్నైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈవో జెరెమీ జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్-షాతో పాటు పలువురు ప్రసంగించనున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం ఉండనుంది. ప్రభుత్వ పాలన, పెట్టుబడులకు అవకాశాలు, కంపెనీలకు ప్రభుత్వ సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై రేవంత్ మాట్లానున్నారు. ఇక అథిథులకు తెలంగాణతో పాటు హైదరాబాద్ ప్రత్యేకతలు తెలిసేలా ప్రచార సామాగ్రిని ప్రభుత్వ సిద్ధం చేసింది. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీ వరకు వివిధ రూపాల్లో ప్రదర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే నగరలో కూడా ప్రచారం ఏర్పాట్లు చేశారు. లైటింగ్ ప్రొజెక్షన్, 3%ణ% ప్రాజెక్షన్ మ్యాపింగ్, ఎల్ఈడీ స్క్రీన్స్ తో ప్రచారం చేయనున్నారు. ఇక ఈ మీటింగ్‌లో అతిథుల కోసం ప్రముఖ టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీత కచేరి కూడా ఏర్పాటు చేశారు. ఇక నాగార్జున సాగర్ దగ్గర ఉన్న బుద్ధవనంను ప్రతినిధులు దర్శించేలా టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక ప్రతినిధులకు హైదరాబాదీ బిర్యానీతో పాటు, తెలంగాణ ప్రసిద్ధ వంటలతో భోజనాలను అందించనున్నారు. అలాగే ప్రత్యేక సావనీర్లకు కూడిన బహుమతిని ప్రభుత్వం తరపున అందించనున్నారు. తెలంగాణ ప్రత్యేకమైన వంటలైన ఇప్ప పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, బాదం కీ జాలి, నువ్వుల ఉండలు, మక్క పేలాలతో కూడిన మరో ప్రత్యేక బాస్కెట్ ను కూడా అతిథులకు గిఫ్ట్‌గా అందించనున్నారు.

# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు హరీశ్‌రావు కీలక లేఖ

**-మొదటి పేజీ తరువాయి:** రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటంలో జరుగుతున్న పొరపాట్లను ఆ లేఖలో ఎండగట్టారు హరీశ్‌రావు. శాసనసభ పనిదినాలు గణనీయంగా తగ్గిపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. రూల్ 12 ప్రకారం సభా కార్యకలాపాలకు అవసరమైనన్ని రోజులు సభను నిర్వహించాల్సి ఉన్నా, అది జరగడం లేదని పేర్కొన్నారు. అలాగే, సరైన కారణాలు లేకుండా సభను తరచూగా, హఠాత్తుగా వాయిదా వేయడం సభా సమయానికి సంబంధించిన రూల్ 13తో పాటు వాయిదా పద్ధతులకు సంబంధించిన రూల్ 16లకు విరుద్ధమని తెలిపారు హరీశ్‌రావు. సభలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సభ్యులకు ఉన్న ప్రధాన క్వశ్చన్ అవర్, జీరో అవర్ నిర్వాహణలో నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రూల్స్ 38 నుంచి 52, అదేవిధంగా రూల్స్ 53 నుంచి 62 వరకు ఉన్న నిబంధనలను పాటించడం లేదని ప్రస్తావించారు. సభలో మంత్రుల నుంచి నేరుగా సమాధానం వచ్చే స్టార్డ్ క్వశ్చన్స్ చర్చకు రాకుండా చేస్తున్నారని, తద్వారా రూల్ 38 కల్పించిన ప్రశ్నల సమయ హక్కును కాలరాస్తున్నారని పేర్కొన్నారు హరీశ్‌రావు. అంతేకాకుండా, ఒక ప్రశ్నకు సంబంధించి సమగ్రంగా చర్చించేందుకు, ప్రభుత్వం నుంచి స్పష్టత తీసుకునేందుకు సభ్యులకు ఉండే సప్లిమెంటరీ క్వశ్చన్స్ అవకాశాన్ని నిరాకరించడం, కుదించడం రూల్ 50 ప్రధాన ఉద్దేశానికి విఘాతం కలిగించడమేనని అన్నారు. ప్రజా సమస్యలను తక్షణమే ప్రస్తావించే జీరో అవర్‌ను కూడా ప్రతిసారి కుదించడం సభా హక్కులను దెబ్బతీయడమేనని స్పష్టం చేశారు హరీశ్‌రావు. అలాగే, అన్ స్టార్డ్ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకపోవడం.. రూల్ 39 ప్రకారం వీటికి లిఖితపూర్వక సమాధానాలు సభలో ప్రవేశపెట్టాలని సూచించారు. అలాగే, రూల్ 41 ప్రకారం నిర్ణీత గడువులోగా సభ్యులకు ఆ సమాధానాలు అందజేయాలని... కానీ ఈ నిబంధనలను పాటించకపోవడంతో సభలో జవాబుదారీతనం లోపించిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా అసెంబ్లీలో హౌస్ కమిటీలను ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం (రూల్ 196, 198) కమిటీలను కచ్చితంగా నియమించాల్సి ఉన్నా, ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసినా, కమిటీల పని మాత్రం ఆగకూడదని రూల్ 227 స్పష్టంగా చెబుతోందని, కానీ అసలు కమిటీలే లేకపోవడం వల్ల ప్రభుత్వ పనితీరుపై పర్యవేక్షణే లేకుండా పోయిందని తెలిపారు. అలాగే, ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ రాజీనామా చేసినప్పటికీ, ఆ కమిటీని తిరిగి ఏర్పాటు చేయలేదని గుర్తుచేశారు. కమిటీల పని ఎప్పుడూ ఆగకూడదని, సమావేశాలకు సరిపడా సభ్యులు ఉండాలని రూల్స్ 199, 201 చెబుతున్నా.. వీటిని పట్టించుకోకపోవడం వల్ల కమిటీల వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ స్పీకర్ నియామకం జరగకపోవడం మరో ప్రధాన ఉల్లంఘన అని ప్రస్తావించారు. రూల్ 8 ప్రకారం డిప్యూటీ స్పీకర్‌ను తప్పనిసరిగా ఎన్నుకోవాల్సి ఉంటుందని సూచించారు. సభలో సభ్యుల హక్కులను పరిరక్షించే ప్రివిలేజ్ కమిటీకి డిప్యూటీ స్పీకరే చైర్మన్‌గా వ్యవహరిస్తారని, ఆ పదవి ఖాళీగా ఉండటంతో కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని చెప్పుకొచ్చారు. ఫలితంగా, సభ్యుల హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన అనేక ఫిర్యాదులు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని, ఇది రూల్ 256, 257లకు విరుద్ధమని స్పష్టం చేశారు హరీశ్‌రావు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోవడమే అత్యంత ఆందోళనకరమైన విషయమని అసహనం వ్యక్తం చేశారు. శాసనసభ (ఫిరాయింపుల నిరోధక) నిబంధనలు-1986, ముఖ్యంగా రూల్స్ 3 నుంచి 7 ప్రకారం.. విచారణ జరిపి, నోటీసులు జారీ చేసి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నా.. తీసుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2) కు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు. గతంలో మణిపూర్ రాష్ట్రానికి చెందిన కైశం మేఘచంద్ర సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఫిరాయింపు పిటిషన్లపై నిర్ణీత గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టంగా హెచ్చరించినప్పటికీ, ఆ తీర్పును పట్టించుకోకపోవడం రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీయడమేనని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

# నేటి జీవన శైలి కారణంలో మన దేశంలో ఆహార సంస్కృతి పూర్తిగా మారిపోయింది

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

బోల్డ్ ఫ్లేవర్లు, లేట్ నైట్ భోజనం, డిన్నర్ తర్వాత ఫోన్‌లో స్క్రోల్ వంటి ఆరోగ్యాన్ని అటక ఎక్కించే అలవాట్లు అందరికీ వంటపడుతున్నాయి. కానీ ఈ అలవాట్లు మీ పాలిట సైలెంట్ క్లిల్లర్స్ అవుతున్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే చిన్న వయసులోనే ఎందరో యువత తీవ్రమైన కడుపు రుగ్మతలతో బాధపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో క్యాన్సర్ ప్రారంభ దశలోనూ ఉన్నారు. గత నెలలో 34 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కడుపు క్యాన్సర్‌ను నిర్ధారించే బయాప్సీ ఫలితాలతో వచ్చాడని హైదరాబాద్‌లోని అపోలో క్యాన్సర్ సెంటర్ మెడికల్ ఆంకాలజీ డైరెక్టర్ డాక్టర్ నిఖిల్ సురేష్ ఘద్యల్పాటిల్ చెప్పారు. అయితే సదరు యువకుడికి ఎలాంటి కుటుంబ చరిత్ర లేదు. ధూమపానం, మద్యం అలవాట్లు కూడా లేవు. అయినా ప్రాణాంతక క్యాన్సర్‌ను సూచించే లక్షణాలు కనిపిస్తున్నట్లు వివరించాడు.

**ఆరోగ్యాన్ని గుల్ల చేసే రుచులు నాలుక ఎందుకు కోరుతుంది?**



మన దేశంలోని ప్రజలు వంటకాల్లో మసాలా దినుసులను ఉపయోగిస్తారు. మిరపకాయలలోని బయోయాక్టివ్ సమ్మేళనం అయిన క్యాప్సైసిన్ తక్కువ మోతాదులో శోథ నిరోధక ప్రయోజనాలను కలిగి ఉంటుంది. కానీ దీన్ని ఎక్కువగా, లేదా తరచుగా తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిటిస్, విరేచనాలు, కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. క్యాప్సైసిన్ మన మెదడు సహజ నొప్పి నివారణ మందులు అయిన ఎండార్ఫిన్‌లను విడుదల చేయడాన్ని ప్రేరేపిస్తుంది. ఒత్తిడితో కూడిన సందర్భాల్లో స్పైసీ ఆహారం వారికి ఉపశమనంగా సహకరిస్తుంది. మరో మాటలో చెప్పాలంటే వీరు తీసుకునే అదనపు స్పైసీ ప్లేట్ కేవలం రుచి మాత్రమే కాదు.. మారువేషంలో ఉన్న ఒత్తిడి ఉపశమనం.

**వేళాపాళాలేని భోజనం**

నేటి వర్క్ కల్చర్ ఆకలికి, షెడ్యూల్ కు మధ్య తీవ్ర అసమతుల్యతను సృష్టిస్తోంది. బ్రేక్ ఫాస్ట్ మానేయడం వల్ల %+జు=ణ% 2.7 రెట్లు పెరుగుతుంది. అదే నిద్రకు మూడు గంటలలోపు తినడం వల్ల 7.45 రెట్లు పెరుగుతుంది. రోజంతా భోజనం మానేసి రాత్రి 10 గంటల ప్రాంతంలో ఫోన్ స్క్రోల్ చేస్తూ అతిగా తినేస్తుంటారు. ఆలస్యంగా భోజనం చేయడం వల్ల ఆహారం జీర్ణక్రియపై ప్రభావం చూపడమే కాదు.. సిర్కాడియన్ జీవశాస్త్రంలో స్క్రీన్ల జోక్యం చేసుకోవడం, పేగు చలనశీలతను మందగించడం, యాసిడ్ ఎక్స్‌పోజర్‌ను పెంచడం వంటివి కూడా జీర్ణక్రియను ప్రభావితం చేస్తాయి. ఇది కేవలం అసౌకర్యం మాత్రమే కాదు. చికిత్స చేయకపోతే GERD బారెట్ అన్నవాహికకు దారితీస్తుంది. ఇది ప్రాణాంతక స్థితికి చేరి చివరికి క్యాన్సర్‌గా మారే అవకాశం లేకపోలేదు

# పౌష్టికాహారానికి గుడ్డే ఆధారం

-ప్రతీ రోజు ఆహారంలో గుడ్డును చేర్చుకోవాలి ,,, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7:

దుండిగల్ సర్కిల్ పరిధిలోని ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నేషనల్ ఎగ్ కో–ఆర్డినేషన్ కమిటీ (నెక్) ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పౌష్టికాహారంలో గుడ్డు అత్యంత ముఖ్యమైనదని, ఆరోగ్యవంతమైన



జీవితానికి ప్రతీ రోజూ ఒక కోడి గుడ్డు తప్పనిసరిగా తినాలి" అన్నారు. చౌకగా, సులభంగా అందుబాటులో లభించే పూర్ణాహారం గుడ్డు



మాత్రమేనని, ప్రజలు దాన్ని తమ రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెక్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డివిజన్ జీడిమెట్ల పరిధిలో తత్త్వమసి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆయురారోగ్యాలు, శాంతి–సమృద్ధులు కలగాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు ధమ్మని శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు బేకు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి, శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షుడు



బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సుచిత్రలో 'ట్రినోరా ఈఎన్టీ హాస్పిటల్ & స్పీచ్ థెరపీ ప్రారంభం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ సుచిత్ర ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రినోరా ఈఎన్టీ హాస్పిటల్ & స్పీచ్ థెరపీ సెంటర్‌ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ సేవాభావం, ప్రేమ భావనతో ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యసేవలు అందించడం ప్రతి వైద్యవృత్తిదారి ధర్మమని పేర్కొన్నారు. ప్రజల నమ్మకం, విశ్వాసం సంపాదించుకుంటూ ట్రినోరా ఈఎన్టీ & స్పీచ్ థెరపీ సెంటర్ ప్రజా,,ప్రయోజనాలకు తగ్గట్లుగా నిలబడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో ఫాదర్స్ మోడల్ ఫౌండర్, సీనియర్ జర్నలిస్ట్ కీ.శే. మంతెన లింగం కుమారుడు డాక్టర్ మంతెన రవికిరణ్, డాక్టర్ మౌనిక, ఫాదర్స్ మోడల్ స్కూల్ చైర్మన్ మంతెన పద్మ, స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి,



కుంటి మల్లేష్, తోకల నాగేష్ రెడ్డి, కాలే నాగేష్, కాలే గణేష్, కుంట వేణు, నార్లకంటి కుమార్, మరియు బస్తీవాసులు ఉపేందర్, నరేష్, బిక్షపతి, ప్రేమ్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లి ఇందిరమ్మ కాలనీ బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందంతో కలిసి జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికవర్ వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఆర్ సాధు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, పరశురాం గౌడ్, ధర్మారెడ్డి, రాంబాబు గౌడ్, గోపాల్ రెడ్డి, చారి పలువురు



# ఎస్ ఎన్ డి పి పనులను పర్యవేక్షించిన పిర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి





-పిర్జాదిగూడ కాశి వారి సింగారం మధ్యన రోడ్లను పది రోజులలో వాడుకలోకి తేవాలని అధికారులకు తెలిపిన తుంగతుర్తి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 7 తెలంగాణ పత్రిక

పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న ఎస్ ఎన్ డి పి (స్ట్రాటెజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రాము) పనులను ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పర్యవేక్షించారు ప్రస్తుతం జరుగుతున్న డ్రెయినేజీ లైనింగ్ రోడ్ రీస్టోరేషన్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఎస్ ఎన్ డి పి పనులు పూర్తికావడంతో వర్షాకాలంలో ఇబ్బందులు కలిగించే వరద నీరు మురుగు నీటి సమస్యలు తగ్గిపోతాయని తెలిపారు. ప్రజలకు త్వరగా ఉపయోగపడే విధంగా పీర్జాదిగూడ కాచివాని సింగారం రోడ్డును పూర్తి చేయాలని సంబంధిత శాఖ కాంట్రాక్టర్ లను అధికారులను సమన్వయ పరచి వారితో మాట్లాడి పనులను పూర్తి చేయాలని చెప్పారు. అంతేకాకుండా పనులను నాణ్యత ప్రమాణాలకు లోబడి, ఎలాంటి లీకేజీలు లేకుండా, భవిష్యత్తులో సమస్యలు రాకుండా అత్యంత జాగ్రత్తగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పీర్జాదిగూడ కాచవని సింగారం రోడ్డును పది రోజుల లోపే ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చంద్రారెడ్డి వీరాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త వంగూరి పరమేష్ మాజీ కో–ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్ పెంటయ్య గౌడ్ వంగూరి ప్రభంజన్ స్థానిక నాయకులు పలు కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 7 తెలంగాణ పత్రిక

భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి ఈ రోజు బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ అంతర్జాతీయ క్లబ్‌లో, బీహెచ్ఈఎల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె తెలిపారు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం పది సంవత్సరాల పాలనలో చేతివృత్తి నేసవారిని ప్రోత్సహించేందుకు అనేక పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని. నెయ్యబడిన వస్త్రాలకు గౌరవం పెంచే విధంగా అమలు చేసిన పథకాలు పద్మశాలి సమాజ అభివృద్ధికి దోహదం చేశాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పద్మశాలి సమాజానికి అండగా నిలుస్తూ, అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, తేల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, పద్మశాలి సంఘ అధ్యక్షుడు రమేష్, జనరల్ సెక్రటరీ వీణా నారాయణ, అలాగే సోమదాస్, నాగభూషణం, చిరంజీవిళ్లు, వాసు, యాదగిరి, మధు తదితరులు పాల్గొన్నారు.ం

## అయ్యప్ప స్వామి పడిపూజలో ఆదర్శ్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ శాంతి నగర్ కాలనీలో నర్రా బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య



అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు అయ్యప్ప స్వామి వారు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులతో మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## కనుల విందుగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ

-పాల్గొన్న కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ కృష్ణ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7:

పటాన్‌చెరువు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధి గడ్డపోతారంలో బాశెట్టిగారి వేణు, ప్రదీప్ అయ్యప్ప



స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ, "అతి పవిత్రమైన అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నిత్యజీవితంలోని వ్యస్తత మధ్య కొంత సమయం ఆధ్యాత్మికతకు కేటాయిస్తే మనసు ప్రశాంతంగా ఉండటమే కాకుండా కుటుంబం సుఖసంతోషాలతో నిండిపోతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి, మాజీ ఎంపీపీ రవీంద్ర గౌడ్, ఉప సర్పంచ్ పెంటేష్, తాజా మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్, 27వ వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్, నాయకులు అనిల్ కుమార్, శ్రీనివాస్, శ్రీధర్, బాలకృష్ణ, శ్రీశైలం యాదవ్, కొడకంచి నందు, కొడకంచి అర్జున్, కొడకంచి సాయి, బశెట్టిగారి చందు, బశెట్టిగారి కార్తీక్‌తో పాటు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## "గాజులరామారంలో తక్ష్ డెంటల్ క్లినిక్ ప్రారంభం"

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటైన తక్ష్ డెంటల్ క్లినిక్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన, మాట్లాడుతూ "ప్రజలకు నాణ్యమైన దంత వైద్యం అందించడానికి ఈ క్లినిక్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు.




స్థానికులకు ఈ తరహా సౌకర్యాలు అందుబాటులోకి రావడం హర్షణీయం" అని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయన్న నమ్మకాన్ని నిర్వాహకులు వ్యక్తం చేశారు. స్థానికంగా నూతనంగా ఏర్పడిన ఈ డెంటల్ క్లినిక్ ప్రజలకు అధునాతన దంత చికిత్సలను అందించేందుకు సిద్ధంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శంకర్ నాయుడు, మంజునాథ్, అరుణ్ తదితర నాయకులు పాల్గొని క్లినిక్ నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 7 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం నగరం: 39వ డివిజన్ లో సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాదూరి ప్రసాద్, టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ ఇమామ్ బాయ్, మదూరి సైదారావు, వసీం తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ స్టాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్,07, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ స్టాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిజామాబాద్ స్టాఫర్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ అధ్యక్షతన ఆదివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగింది. ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించడం జరిగింది. గత రెండేళ్లుగా అసోసియేషన్ అధ్యక్షునిగా కొనసాగుతున్న కర్క రమేష్ ప్రస్తుతం వాడి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నాడు. దీంతో కమిటీని మార్పు చేయాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు అసోసియేషన్ అధ్యక్షులుగా గుండాజీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా హైమాద్, కోశాధికారిగా కిషోర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా హరికృష్ణ, ఉపాధ్యక్షులుగా సదానంద్, కొక్కు రవికుమార్, గౌరవ అధ్యక్షులుగా కొట్టూరు శ్రీనివాస్, సలహాదారులుగా మల్లెపూల నరసయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఏడాది కాలం పాటు కొనసాగించేలా కమిటీ నిర్ణయం తీసుకుంది. అనంతరం నూతన కమిటీని అసోసియేషన్ సభ్యులు శాలువాలు, పూలదండలతో సన్మానం చేసి అభినందించారు. ఈ సమావేశంలో బ్యాగరి శ్రీనివాస్, తంగేళ్ల ప్రకాష్, రోండ్ల శ్రీనివాస్ రెడ్డి, మల్లెపూల నవీన్ కొట్టూరు ప్రమోద్ లు పాల్గొన్నారు..

# గ్లోబల్ సమ్మేట్ తో తెలంగాణకు దశ దిశ మార్చనున్నారు టీజీ ఐ.ఐ.సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి



సంగారెడ్డి డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ పెట్టుబడులకు కీరబ్బా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు టిజి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. హైదరాబాదులోని ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న రైసింగ్ గ్లోబల్ సమ్మెకు ఏర్పాట్లను ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. గ్లోబల్ సమ్మేట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిర్మల రెడ్డి హాజరై వివిధ అంశాలపై మాట్లాడినట్టు ఆమె తెలిపారు. ఫ్యూచర్ సిటీ అంటే హైదరాబాదు అని గుర్తింపు పొందేలా గ్లోబల్ సమ్మేట్ ప్రాంగణంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు సాగుతున్న ప్రణాళికకు పెట్టుబడులు రానున్నాయి సుమారు 150 మంది అత్యంత ప్రముఖులు ఈ సమ్మెలో పాల్గొనబోతున్నారని ఆమె వివరించారు.

# రేపు సోమవారం ప్రజావాణి రద్దు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక



2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు- 2025 దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ గారుఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని, కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదని కోరారు.

# ఉప్పల్ స్టేడియంకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క







-రాచకొండ సీపీతో కలిసి మెస్సి ఫ్రెండ్లీ ఫుట్బాల్ ఉ మ్యాచ్ ఏర్పాట్ల పర్యవేక్షణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 7 తెలంగాణ పత్రిక

ఉప్పల్ స్టేడియంలో డిసెంబర్ 13న జరగనున్న మెస్సి ఫ్రెండ్లీ ఫుట్బాల్ మ్యాచ్ ఏర్పాట్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అడిషనల్ డీజీ విజయ్ కుమార్ రాచకొండ సిపి సుధీర్ బాబులతో కలిసి పర్యవేక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు లియోనల్ మెస్సి ఫుట్బాల్ మ్యాచ్ కు దేశం నలుమూలల నుంచి అభిమానులు వస్తున్నందున పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు దేశం నలుమూలల నుంచి వేలాది మంది ఫుట్బాల్ క్రీడాభిమానులు మ్యాచ్ కోసం వస్తున్న నేపథ్యంలో భద్రత సౌకర్యం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని నిర్దేశించిన సమయం కంటే ముందే అభిమానులు స్టేడియంలోకి చేరుకొని వారి వారి సీట్లలో కూర్చోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు క్రీడా అభిమానులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను రాచకొండ సిపి సుధీర్ బాబు పోలీస్ అధికారులు హెచ్ సీఏ అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు మెస్సి మ్యాచ్ కోసం వచ్చి వెళ్లే మార్గాలు ముఖ్యమంత్రి మంత్రులు ఇతర విఐపి లు వచ్చి వెళ్లే మార్గాలను డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా పరిశీలించారు మొత్తంగా హాజరవుతున్న అభిమానుల సంఖ్య సులభంగా వచ్చి వెళ్ళేందుకు ఏర్పాటుచేసిన గేట్ల సంఖ్య పార్కింగ్ ఫుట్బాల్ క్రీడా అభిమానుల కోసం మెట్రో ఆర్టీసీ వంటి రవాణా సంస్థల ద్వారా ఏర్పాటు చేస్తున్న రవాణా సౌకర్యాలను ఆయన సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# సిఐటియు రాష్ట్ర మహాసభలకు తరలిన నాయకులు కార్మికులు



సంగారెడ్డి డిసెంబర్07(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

ఉమ్మడి మెదక్ జిల్లాలో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభలకు సంగారెడ్డి జిల్లా నుంచి కార్మికులు మరియు నాయకులు ఆదివారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి నేతృత్వంలో సుమారుగా 500 మంది పైగా కార్యకర్తలు నాయకులు వాహనాల్లో మెదక్ చేరుకున్నారు. మూడు రోజులు పాటు ఈ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని యాదగిరి తెలిపారు. సిఐటియు అంటేనే కార్మికుల పార్టీగా పేరుపొందినటువంటి రాష్ట్ర నాయకులతో సభలు సమావేశాలు పెట్టడం ద్వారా బలపడుతున్నటువంటి కార్మిక సంఘాలు కార్మికులు కూడా సిఐ టి యు యూనియన్ ని వివిధ ఫ్యాక్టరీలను ఎన్నుకోవడం జరుగుతుంది కాబట్టి కార్మికులు ఎక్కువ శాతం వెళ్లే అవకాశాలు ఉన్నందున చాలామంది సంగారెడ్డి నుంచి మెదక్ పట్టణానికి తరలి వెళ్లడం జరిగినది. ఈ మహాసభలకు యాదగిరి అధ్యక్షత వహించారు.

# కాంక్రీట్ లారీ టైరు ఓడిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది



సంగారెడ్డి డిసెంబర్ 7 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి లోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై ఈరోజు ఉదయం కాంక్రీట్ లారీ టైరు ఓడిపోవడంతో అండర్పాస్ వద్ద వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ద్విచక్ర వాహనాలు, పాదాచార్యులు, ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న ట్రాఫిక్ జామైన పోలీసులు వెంటనే స్పందించకపోవడంతో ఇరువైపులా ఆగి ఉన్న వాహనాలని ట్రాఫిక్ పోలీసులు స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా ఉండాలని కోరుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి వాహనాన్ని తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించాలని వాహనదారులు ప్రయాణికులు పాదాచారులు కోరుతున్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

ఇల్లంతకుంట, డిసెంబర్ 7 తెలంగాణ పత్రిక

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతంగా, సజావుగా ఎన్నికలు జరిగేలా ప్రజలందరూ సహకరించాలని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని పొత్తూరు గ్రామంలో గ్రామస్తులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 14న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, తమ అమూల్యమైన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఓటరు వినియోగించుకోవాలని తెలిపారు.ఎవరైనా అసాంఘిక శక్తులు ఓటర్లను బెదిరించినా, ప్రలోభాలకు గురి చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు హెడ్ కానిస్టేబుల్ కొమురయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జోగులాంబ గద్వాల సమగ్రాభివృద్ధి కోసం

-తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'లో కీలక ప్రతిపాదనలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

జోగులాంబ గద్వాల జిల్లా సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యంగా, సీనియర్స్ ఫోరం, జోగులాంబ గద్వాల జిల్లా తరపున కీలకమైన అభివృద్ధి ప్రతిపాద నలను 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' (డిసెంబర్ 8-9, 2025) ఎజెండాలో చేర్చాలని రాష్ట్ర నాయకత్వానికి అభ్యర్థన అందింది. గౌరవనీయులైన డా. మల్లు రవి గారికి (మాజీ ఎంపీ, చైర్మన్ టి పిసిసిక్రమశిక్షణా కమిటీ) ఈమేరకు ఒ కలేఖ సమర్పించబడింది. నీతి ఆయోగ్ గుర్తించిన వెను కబడిన ప్రాంతంగా, జాతీయ రహదారి-44పై వ్యూహాత్మక స్థానం కలిగి, జూరాల ప్రాజెక్ట్ నీటి లభ్యత ఉన్నప్పటికీ, గద్వాల జిల్లా అభివృ ద్ధిలో వెనుకబడి ఉందని ఆ లేఖలో స్పష్టం చేశారు. కోట్ "గద్వాల జిల్లాలో ప్రసిద్ధి చెందిన చేనేత చీరలు, గొప్ప వ్యవసాయ సామర్థ్యం, చారిత్రక వారసత్వం రూపంలో అపారమైన అభివృద్ధి సామర్థ్యం ఉంది. ఈ ప్రతిపాద నలను సమ్మిట్‌లో చేర్చడం ద్వారా తెలంగాణ 2047 విజన్‌కు అనుగు ణంగా దీర్ఘకాలిక ప్రాంతీయ అభివృద్ధికి పునాది పడుతుంది," అని సీనియర్స్ ఫోరం, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు శ్రీ కె. మోహన్ రావు తెలిపారు.

## ప్రతిపా దించిన ప్రధానాంశాలు

ప్రాంతీయ అభివృద్ధి ఎజెండాలో చేర్చాలని అభ్యర్థించిన ఐదు ప్రధాన అంశాలు: సీడ్ హబ్ ఏర్పాటు,జూరాల సాగునీటిని ఉపయోగించుకుని వ్యవ సాయం, విత్తన పరిశోధన మరియు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాప న,విద్యా సంస్థల బలో పేతం,ఉన్నత విద్య మరియు సాంకేతిక సంస్థలను ఏర్పాటు చేయడం, ద్వారా స్థానిక యువత కు, ప్రత్యేకించి ఇంజనీరింగ్ గ్రాడ్యు యేట్లకు ఉపాధి అవకాశాలు కల్పిం చడం.చేనేత రంగం ఆధునికీ కరణ,: గద్వాల చేనేత (చీరల) పరిశ్రమకు నైపుణ్యాభివృద్ధి, ఆధునిం కీకరణ, మెరుగైన మార్కెటింగ్ మద్దతుతో జాతీయ బ్రాండింగ్‌ను కల్పించడం. పర్యాటకఅభివృద్ధి:హంపీ-జోగులాంబ శక్తి పీఠం మార్గాన్ని, గద్వాల కోట, రంగనాయకల దేవాలయం వంటి చారిత్రక సర్క్యూట్ లను మెరుగుపరచి, యునెస్కో హెరిటేజ్ గుర్తింపు కోసం కృషి చేయడం. పారిశ్రా మికీకరణ: వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, చిన్న మరియు మధ్య తరహా సంస్థల ఏర్పాటు ద్వారా స్థానిక వనరులకు అనుసంధానించబడిన ఉద్యోగ కల్పన యూనిట్లను స్థాపించడం.ఈ ప్రతిపాదనలను సమ్మిట్ కమిటీ



పరిశీలనకు ఉంచి, వాటిని వెంటనే అమలు చేయాలని సీనియర్స్ ఫోరం రాష్ట్ర నాయకత్వాన్ని కోరింది.కె. మోహన్ రావు:అధ్యక్షులు, సీనియర్స్ ఫోరం, జోగులాంబ గద్వాల జిల్లా

# అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారుల ఏకగ్రీవం





**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)**

అయిజ మండలం లో గుడిదొడ్డి, రాజాపురం, కుర్వపల్లి, జడదొడ్డి , కిస్తాపురం ,గ్రామాల్లో టిటి సర్పంచులు టిటి దొడ్డి ఉప సర్పంచి ఏకగ్రీవ ఎన్నిక. శాలువాతో సత్కరించి అభినందించిన ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో సంపత్ కుమార్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి పరిపాలన ప్రజలకు నచ్చి ఈరోజు ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులను గెలిపించుకుంటున్నారని మరియు కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరంలో చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అయినటువంటి ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ రైతు బీమా రైతు భరోసా ఉచిత బస్సు రేషన్ కార్డులు అలాంటి మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు అందుకున్నారని ఆయన అన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం వేణు సోంపురం చిన్న తాండ్రపాడు వరకు బిటి రోడ్డు నిర్మాణం కొరకు ప్రత్యేక జీవో తీసుకొచ్చామని మరియు దానితోపాటు ఉండవల్లి మండలం కంచిపాడు గ్రామంలో ఒక ప్రభుత్వ పాఠశాలకు కోటి రూపాయలు మంజూరు చేయించడం తన స్వగ్రామమైన చిన్నతండపాడు గ్రామంలో ఉన్న పాఠశాలకి కోటి రూపాయలు మంజూరు చేయించడం అంతేకాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో ఇంకా అనేక చోట్ల బీటీ రోడ్లు సిసి రోడ్లు అంగన్వాడీ బిల్డింగులు గ్రామపంచాయతీ భవనాలు లాంటి వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతూ ఉన్నాయని దురదృష్టవశాత్తు నేను ఓడిపోయినప్పటికీ నా అలంపూర్ ప్రజలను ఏనాడు ఓడిపోనివ్వనని సంపత్ కుమార్ అన్నారు. అలంపూర్ అభివృద్ధి కోసం అలంపూర్ శ్రేయస్సు కోసమే నేను నాటి నుంచి నేటి వరకు పోరాటం చేస్తున్నానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లా మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు ఆల్రెడీ ఒకసారి నష్టపోయారని మళ్ళీ స్థానిక ఎన్నికల్లో వాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోయి వాళ్ళ గ్రామాలకు అభివృద్ధిని దూరం చేసుకోకూడదని చెప్పారు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలుపొందితే ఆ గ్రామాలకు సంపత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకొస్తానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం తాను చేసిన కృషి అంతా కాదని విద్య వ్యవస్థను అట్టడుగు స్థాయి వాళ్లకు కూడా అందాలని ఆనాడు డిగ్రీ కళాశాలను ఏడు రెసిడెన్షియల్ స్కూళ్లను మరియు బీసీ హాస్టల్ ని తీసుకురావడం జరిగిందని విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి చదువుకున్నవాడిగా నేను చాలా కృషి చేశానని ఇంకా చేస్తాను అని సంపత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప ఐజా మండల అధ్యక్షులు కురువ జయన్న మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకపురం రాముడు, మద్దిలేటి దేవేంద్ర తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుందాం

**-స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా కె.టి దొడ్డి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే**

**జోగులాంబ గద్వాల జిల్లా (తెలంగాణ పత్రిక)**

ఈ రోజు గద్వాల నియోజకవర్గం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కె.టి దొడ్డి మండల పరిధిలోని కుచినెర్ల , మల్లాపురం తండా, సోంపురం గ్రామాలలో తాను బలపరిచిన సర్పంచి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో అభివృద్ధి చెందాలంటే మా తరఫున బలపరిచిన అభ్యర్థులకు గెలిపించాలని కోరారు గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే నేను బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మెల్యే గారు కోరారు గ్రామాల అభివృద్ధి చెందాలంటే గ్రామ సర్పంచులు మనవాళ్లు గెలవాలి నేను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి కె.టి దొడ్డి మండల అభివృద్ధికి కృషి చేయడం జరిగింది ముఖ్యంగా గ్రామాలలోని మౌలిక సదుపాయాలు సి.సి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం మంచినీటి సౌకర్యం విద్యుత్ పాఠశాలలు అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హిందువులకు దేవాలయం దగ్గర ముస్లింలకు మసీదుల దగ్గర క్రిస్టియన్ల కు చర్చి దగ్గర కమిటీ హాల్ లను నిర్మాణం చేసుకోవడానికి ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానికి తో భాగస్వాములై గద్వాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుంది ప్రభుత్వ అమలు పరిచిన సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయించి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం అందించడం జరిగింది. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ పథకాలను మహిళా సంఘాల ద్వారా అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి ధార మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోటి మంది మహిళలను కోటీశ్వరు లను చేయాలని ప్రభుత్వం మహిళలకు వివిధ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించారు. అదేవిధంగా మండలానికి బస్సు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ కేంద్రం ప్లాంటు ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. భవిష్యత్తులో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందజేస్తూ భవిష్యత్తులో గ్రామాలను



మరింత అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. మీ మీ గ్రామాలలో మేము బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును నెల 11-12-2025 నాడు ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు..... సర్పంచి అభ్యర్థులను గెలిపిద్దాం గ్రామపంచాయతీ అభివృద్ధి వైపు నడిపిద్దాం...ఈ కార్యక్రమంలో DCC జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ,జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,నాయకులు కురుమన్న , హరి ప్రసాద్ గౌడ్, ఖాజా , తిక్కన, సురేష్ నాయక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అధికారాలు, విధులు

**-వైద్య ఉమాశేషారావు లెక్చరర్**

**కామారెడ్డి ,డిసెంబర్ 7, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ప్రతి పల్లె చైతన్యం తో ఎన్ని కల్లో మునిగి ప్రతి ఇంటా విన బడుతున్న మాట సర్పంచ్ ఎన్నికలు, వార్డు సభ్యుల ఎన్ని కలు, ఈనాడు దేశ రాష్ట్ర రాజ కీయాల్లో పేరున్నఏ నాయకు లు ఒకనాడు గ్రామ స్థాయినుం చి నాయకులు గా ఎదిగినవారే 2018 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్ పదవి కాలం వేతనాలు, తొలి గింపు అధికారాలు గురించి తెలుపుతుంది.దేశానికి తొలి పౌరుడు రాష్ట్రపతి ఎలాగో, గ్రామానికి సర్పంచ్ అలాగా, ఆయన గ్రామ రాజకీయాల్లో కేంద్రబిందువుగామారుతాడు.అధికారిక లెక్కలుకన్నవ్యయం చాలా చాలా ఖర్చు చేస్తున్నా రు. పార్టీ గుర్తులకు అతీతంగా జరిగి న వాటి ప్రభావం ఏ మా త్రం తగ్గట్లేదు.సర్పంచ్ యొక్క బాధ్యతలుగ్రామ పంచాయతీ అన్ని కట్టుబాట్లు,నిర్ణయాలను అమలుపరచడం,పంచాయతీ కార్యదర్శిపనినినియంత్రించడం,వారు చేసే పనిని పరిశీ లించిసక్రమంగానిర్వహించడం,గ్రామం లో పరిశుభ్రత నిర్వ హణ,పచ్చదనం ఉండేటట్లు చూసి,గ్రామాల నర్సరీలు నిర్వ హణ చూడడం మంచి నీటి నిర్వహణ,డ్రైనేజీనిర్వహణ,గృహాల నిర్మాణాలు, వ్యాపార సముదాయలనిర్వహణ,రోడ్డులు,వీధి దీపాల నిర్వహణ ఒక గ్రామ అభివృద్ధి,అభివృద్ధి లే మి అనేది సర్పంచ్ ల సామ ర్థ్యంనునిర్ణయిస్తుంది.స్థూలంగా సర్పంచ్ అధికారులు ఈ విధంగా ఉంటాయి.ఆర్థిక అధి కారం:ఖాతాల నిర్వహణ ను పర్యవేక్షిండం,ఖర్చులు చ ట్ట బద్దంగా జరుగునట్లు చూడ డం,ఆడిట్ కు సహకరించడం సామాజికబాధ్యతలు:సామాజికఐక్యత,మహిళరక్షణ,బాలలసంరక్షమానికికృషిచేయడం,శుభ్ర గ్రామం ఆరోగ్య గ్రామం కార్యక్రమాలకునాయకత్వం,పర్యావరణ పరిరక్షణ, న్యాయ శాంతి భద్రతా సంబంధిత అధికారులు:చిన్న చిన్న తగా దాలుపరిష్కరించేఅధికారం,గ్రామం లో శాంతి భద్రత, శు భ్రత,ఆరోగ్యం పరిరక్షణ కు చర్యలు తీసుకోవడం అభి వృద్ధివిధులురహదారులు,కాల్వలు పాఠశాలలు,ఆరోగ్య కేంద్రాల నిర్వహణ,ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో అమలు చేయడం,ఉదాహరణ ఎన్.ఆర్.ఇ.జి.ఏ, పింఛనలు, హౌసింగ్ మొదలగునవి. పారి పాలన అధికారులు: గ్రామ పంచాయతీ సమా వేశాలను నిర్వహించడంపంచాయతీ తీర్మానాలను అమలు చేసే అధికారం పంచాయతీ కార్యా లయం సిబ్బంది పై పర్యవేక్షణ, వివిధ అభివృద్ధి పథకాలు అ మలుపర్యవేక్షణ,73రాజ్యాంగ సవరణ చట్టంప్రకారం ప్రతి గ్రామపంచాయతీ కి గ్రామసభ ఉంటుంది.4 నెలలకు ఒక్క సా రి సమావేశం జరపాలి. గ్రామం లోని రిజిస్టర్ ఓటర్లు అందరు సభ్యులే.సర్పంచ్ అధ్యక్షత వహిస్తారు.ఇది గ్రామ పంచా యతీశాసననిర్మాణఅంగం.గ్రామ పంచాయతీ పని తీరును కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది. గ్రామ సభ సమావేశాలు నిర్వ హించ క పోతే కలెక్టర్ చర్యలు తీసుకుంటారు. తొలిగింపు. ప్ర త్యేక పరిస్థితులు తప్ప ప్రత్యే కంగా ఎన్నికైన సర్పంచ్ ను తొలగించాలేరు .పంచాయితీ నిధులుదుర్వినియోగం , చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్ప




డితే జిల్లా కలెక్టర్ వివర ణ కోరి నిర్ధారణ అయితే తొలిగిస్తారు వేతనం.2021 ముందు నెలకు 5 వెలు గౌరవ వేతనం ఉండేది ప్రస్తుతం 6500వందలు ఉన్నాయి. ఎన్నికల కమిషన్సూచించ న నియమాలు ఒక గ్రామంలో 5 వేల కంటే జనాభా ఉంటే 2.5 లక్షలు 5 వెల కంటే తక్కువ జనాభా ఉంటే 1.5 లక్షలు మాత్రమే ఖర్చు చేయా లి ఎన్నికల ఖర్చుల ను 45 రోజులులోపు సమర్పించాలి. ఈ పరిమితి దాటితే ,నివేదిక సమర్పించుటలో విఫలం అయితే 3 సంత్సరాల వరకు పోటీ చేయడానికి వీలు లేదు నేటి ప్రజాస్వామ్య గ్రామీణ వ్యవస్థ పునాది..అధికారిక లెక్కలకు అభ్యర్థులు ఖర్చుకు పొంతన లేదు. ప్రజాస్వామ్యం ధన స్వామ్యం అయింది. దీన్ని నిందిచాల్సింది నాయకుల్ని కాదు. ప్రజలేబాద్యులు. పార్టీలకు అతీతంగా, కులాలకు అతీ తంగా, నిజాయితీగా పనిచేసే వ్యక్తులనుఎన్నుకోవాలి. అధికారం సేవే అనే బాధ్యత అని గుర్తించాలి.

## నిజామాబాద్ పద్మశాలి వసతి గృహ కార్యవర్గం ప్రమాణస్వీకారం





**విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 7, తెలంగాణ పత్రిక**

నిజామాబాద్ పద్మశాలి వసతి గృహ కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది.. అధ్యక్షులుగా దీకొండ యాదగిరి, ఉపాధ్యక్షులుగా ఎనగందుల మురళీ, గుజ్జేటి వెంకట నరసయ్య, విజయ సారథి, ప్రధాన కార్యదర్శిగా వెంకట నర్సయ్య, కోశాధికారిగా కన్నరాజు, సహాయ కార్యదర్శులుగా బొమ్మెర తులసి ప్రసాద్, దేవిదాస్, వెంకటేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మురళీ, కల్చరల్ సెక్రటరీగా శ్రీనివాస్ కార్యవర్గం మొత్తం ప్రమాణ స్వీకారం చేసింది.. సహాయ కార్యదర్శులుగా బొమ్మెర తులసి ప్రసాద్ కు కుటుంబ సభ్యులు ప్రియ చైత్ర జై శుభాకాంక్షలు తెలిపారు.. లెజెండ్ తులసి గ్రూప్ సభ్యులు స్నేహితులు కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు..

## వైభవంగా కోల ఈశ్వరయ్య 85వ జన్మదిన వేడుకలు



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలో నివసిస్తున్న ప్రముఖ విద్యావేత్త, హెడ్మాస్టర్‌గా అనేక పాఠశాలల్లో సేవలందించిన కోల ఈశ్వరయ్య 85వ జన్మదిన వేడుకలు శనివారం విఐపి ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శిష్యులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈశ్వరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు అతిథులు మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఈశ్వరయ్య వంటి గురువులు సమాజానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పాల్వంచలో పూరి గుడిసె దగ్ధం



**కామారెడ్డి ,డిసెంబర్ 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని ఫరీద్ పేట్ గ్రామానికి చెందిన పూరిగుడిసె శనివారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయింది. 60 వేలు , నగలు నిత్యవసర సరుకులు, గృహపకరణాలు, మంటల్లో కాలిపోయాయని రోడ్డుపై పడ్డామని బాధితులు ఎర్రోళ్ల రాజయ్య,శ్యామల దంపతులు పేర్కొన్నారు. ఘటన విషయం తెలుసుకున్న ఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక లీడింగ్ ఫైర్ ఫైటర్ రవీందర్ రెడ్డి ప్రమాదం గురించి బాధిత కుటుంబాన్ని అడిగి తెలుసుకుని 1.50 లక్షల రూపాయలు ఆస్తి నష్టం అంచనా వేశారు. ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు వేడుకున్నారు. మానవత్వం చాటుకున్న గ్రామస్తులు పాల్వంచ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ తక్షణమే స్పందించి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నిరాశ్రయులైన ఎర్రోళ్ల రాజయ్య కుటుంబానికి తన వంతు సహాయంగా 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు తక్షణమే మంజూరు చేయించి కట్టిస్తామని వారికి ఉండడానికి స్థానికముగా డబుల్ బెడ్ రూమ్ ఉంచడానికి హామీ ఇచ్చారు. మరియు మాజీ వైస్ ఎంపీపీ జీడిపల్లి నరసింహారెడ్డి 10వేల రూపాయలు, మాజీ ఉపసర్పంచ్ మల్లెపూల శ్రీకాంత్ గౌడ్ 5000 వేల రూపాయలు,టీ.రాజిరెడ్డి 500 రూపాయలు,సాకలి శివయ్య ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు యువకులు సహాయంతో మంటలను ఆర్పారు.

# మళ్లీ మోసపోయి గోసపడొద్దు..

**-బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి....**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)



పలు గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో మోసపోయామని,మరోసారి సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేసి మళ్లీ గోసపడొద్దని బాసు హనుమంతు నాయుడు అన్నారు.. ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండలం కె.టీ.దొడ్డి,కుచినెర్ల,కొండాపురం మరియు గట్టు మండలం బల్గెర గ్రామంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు .. అనంతరం, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశమై,దిశ నిర్దేశం చేశారు.... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యాసంగిలో కొన్న దాన్యానికి ఇప్పటికీ బోనస్ ఇవ్వ కుండా మోసం చేసిందని, యూరియా బస్తాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు.జాబ్ క్యాలెండర్ ప్రక టించి ఏటా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండేళ్లుగా నిరుద్యోగులను మోసం చేస్తున్నదన్నారు.తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యరులను గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు.మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు.... 11వ తేదీన గురువారం జరిగే సర్పంచ్ ఎన్నికల్ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు...ఈ కార్యక్రమంలో నూర్ పాషా, బాసు గోపాల్, సామెలు, రాజు, నల్లారెడ్డి, మద్దిలేటి, తిమ్మారెడ్డి, బెంజ్ మాన్, చిన్న సంతు, ఆనందు, శాంతప్ప, పెద్ద సామేలు, రవి, నరసింహులు, రాజు, వెంకటేష్, వీరేష్, అంజి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# తలసేమియా కరపత్రాలను ఆవిష్కరించిన గంజి రాజమౌళి గుప్తా

**-మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తాం**

కామారెడ్డి ,డిసెంబర్ 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాదు లోని ముషీరాబాద్ 2026 ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా ఈ రోజు తలసేమియా అవగాహనకు సంబంధించిన కరపత్రాలను ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్,ప్రముఖ సమాజ సేవకులు గంజి రాజమౌళి గుప్తా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గంజి రాజమౌళి గుప్తా మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో ఐవిఎఫ్ తెలంగాణ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం సంయుక్త ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు మెగా రక్తదానాలను మరిన్ని నిర్వహిస్తామని అంతేకాకుండా తలసేమియా వ్యాధి రాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని దీనిపైన రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. తల సేమియా చిన్నారుల కోసం నిరంతరమైన రక్తదాన కార్యక్రమాల నిర్వహిస్తూ వేలాదిమంది చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా



అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ఐవిఎఫ్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు వందనపు శైలేష్ గుప్తా,ఐవిఎఫ్ లీగల్ సెల్ చైర్మన్ కోటగిరి శ్రీధర్ లు పాల్గొన్నారు.

# అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థి లను గెలిపించుకొని గ్రామాల అభివృద్ధి చేసుకుందాం

డిసెంబర్ 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గట్టు మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులను సరితమ్మ బలపరిచిన తరపున ప్రచారం నిర్వహించిన.. జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ. గద్వాల నియోజకవర్గ మండల పరిధిలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసిన గ్రామాలలో జడ్పీ మాజీ చైర్పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ సరితమ్మ ప్రచారం నిర్వహించారు.. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి నోచుకోలేదని ప్రజా పాలన ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి చెందాలంటే



కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించుకొని అభివృద్ధి చేసుకుందామని ఆ గ్రామాల ప్రజలకు సరితమ్మ సూచించారు. పదేళ్ల టిఆర్ఎస్ పరిపాలనలో అక్రమాల అవినీతికి పరిపాలన సరిపోయిందని అభివృద్ధి జరగలేదన్నారు...వీరి వెంట ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



మధుసూదన్ బాబు,జమ్మిచేడు ఆనంద్,బాలకృష్ణ నాయుడు, మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, జనరల్ సెక్రటరీ యేసు, ఓంకార్,కుమ్మరి శేఖర్ తదితరులు ఉన్నారు

# బీసీలు ఏకమైతే రాబోయే రోజుల్లో బీసీ సీఎం అవుతారు - మహేష్ గౌడ్






**-పద్మశాలి ల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది**

**- షబ్బీర్ అలీ**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 7, తెలంగాణ పత్రిక

పద్మశాలి విద్యార్థి వసతి గృహ సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ, టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఈరవత్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అలీ మాట్లాడుతూ పద్మశాలి సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు.. పద్మశాలి యువత విద్య వైపు మొగ్గు చూపాలని సూచించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలి వర్గంతో పాటు, చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు.. అర్హులైన వ్యక్తిగత చేనేత కార్మికులకు ఏప్రిల్ 1, 2017 నుండి మార్చి 31, 2024 మధ్య తీసుకున్న బ్యాంకు రుణాలలో గరిష్టంగా ?1 లక్ష వరకు మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఈ పథకం అమలుకు 33 కోట్లు మంజూరు చేశామని చెప్పుకొచ్చారు.. నేతన్నకు భరోసా పథకం కింద చేనేత కార్మికులకు, అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకాలు అందించబడతాయని వివరించారు. జియో-ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేసే ప్రతి అర్హులైన కార్మికుడికి సంవత్సరానికి 18,000 ప్రోత్సాహకం రెండు వాయిదాలలో నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నమని చెప్పారు.. మార్కండేయ భవనానికి పద్మశాలి సమాజ ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు సోలాపూర్‌లో మార్కండేయ భవనం నిర్మాణానికి ప్రభుత్వం కోటి ఆర్థిక సహాయం ఇచ్చామని అన్నారు. టి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ గ్రామీణ ప్రాంతంలో 22 గజాల భూమి అందివ్వడానికి క్యాబినెట్ లో చర్చిస్తామని మంజూరు అయ్యే విధంగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. చేనేత రంగానికి ఊతమిచ్చేందుకు, ప్రభుత్వ శాఖలు మరియు సంస్థలకు అవసరమైన వస్త్రాలను తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్స్ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారానే సేకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందనీ దీని ద్వారా కార్మికులకు నిరంతర ఉపాధి లభిస్తుందని వివరించారు. ఈ ప్రత్యేక పథకాలతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాధారణ సంక్షేమ పథకాలు కూడా పద్మశాలి వర్గంలోని అర్హులైన వారికి అందుబాటులో తీసుకువచ్చాం దాన్ని మీరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారామహిళలకు 2,500 ఆర్థిక సహాయం, 500కే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రయోజనాలనీ చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు నిరాశ్రయులైన వారికి ఇళ్లు నిర్మించుకోవడానికి ?5 లక్షల ఆర్థిక సహాయం అందించే గృహనిర్మాణ పథకం అని. చెప్పుకొచ్చారు.. రాజీవ్ ఆరోగ్యశ్రీ ఈ పథకం కింద ఆసుపత్రులలో ?10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించబడుతుందని అన్నారు. బీసీ లందరూ ఏకమైతే రాబోయే రోజుల్లో బిసి ముఖ్యమంత్రి అవుతాడని వ్యాఖ్యానించారు.. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మీరందరూ కాంగ్రెస్ పార్టీకి సహకారం చేయాలని కోరారు..

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు కిషన్ రెడ్డికి లేదు

**-టి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్య**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 7, తెలంగాణ పత్రిక



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు కిషన్ రెడ్డికి లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు టి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.. నిజామాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కిషన్ రెడ్డి తెలంగాణకు చెప్పుకోదగ్గ అభివృద్ధి కేంద్రం నుంచి ఏం తీసుకొచ్చారో చూపాలని సవాల్ చేశారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా దేనికోసం అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా ఉండి తెలంగాణకు ఏమీ చేయని అసమర్థత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిది అని విమర్శించారు.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని బిజెపి నేతలు ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం విషయంలో ప్రజలతో శభాష్ అనిపించుకుంటుందని గుర్తు చేశారు. ఇది చూసి ఓర్వలేక బిజెపి నేతలు మహా ధర్నా పేరిట ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు అందుకు ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ కనీసం డిపాజిట్ దక్కించుకోలేని విషయాన్ని కిషన్ రెడ్డి మార్చిపోకూడదని అన్నారు. గ్లోబల్ సమ్మిట్ గర్వంగా జరుపుకోబోతున్నాం అని చెప్పుకొచ్చారు. ప్రజల మెప్పుపొంది ప్రజల ముందు గర్వంగా నిల్చున్నామని వ్యాఖ్యానించారు.. కేసీఆర్ నిర్వాకం వల్ల 8 లక్షల కోట్ల అప్పుతో రాష్టాన్ని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారన్నారు. ఒకవైపు వడ్డీలు కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వచ్చే మూడేళ్లలో ఇచ్చిన హామీలు అన్ని తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు..

# బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ జెడ్పిటిసి సస్పెండ్

యాచారం డిసెంబర్ 07( తెలంగాణ పత్రిక ):



-పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలు కింద యాచారం మండల మాజీ జడ్పీటీసీ చిన్నోళ్ళ జంగమ్మ యాదయ్యను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు,మండల బిఆర్ఎస్ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది.జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ తెలిపారు.పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తే వేటు తప్పదని ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే సంక్షేమ పథకాలు అందుతాయి

**-మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**

కామారెడ్డి, డిసెంబర్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కాంగ్రెస్ ను తుక్కు తుక్కుగా ఓడిస్తేనే పథకాలు అమలవుతాయని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో 19, 22 వార్డులకు చెందిన 30 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు షారుక్, అమెర్, ఇమ్రాన్, ఫిరోజ్ మిత్ర బృంద సభ్యులు పార్టీ లో చేరగా వారికి బీ ఆర్ ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటుతో సురుకు పెట్టాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయిందని, ఎన్నికల ముందు గ్యారెంటీ కార్డులు పంచి బాండ్ పేపర్ రాసిచ్చారన్నారు. కానీ ఇప్పటికీ రెండు సంవత్సరాలయిందనీ, ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, హన్మాండ్లు, పట్టణ యూత్ ఉపాధ్యక్షులు చంద్రకాంత్, కోశాధికారి నీరడీ సాయి, యూత్ నాయకులు సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులను గెలించండి

**-సర్పంచ్ అభ్యర్థి బచ్చల భారతి.**

మణుగూరు డిసెంబర్7, తెలంగాణ పత్రిక.



తెలుదేశం పార్టీ ఆధ్వర్యంలో సమితిసింగారం పంచాయతీ సర్పంచ్ బచ్చల భారతి, వార్డు సభ్యులని గెలిపించాలని ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రైల్వే గేట్ అరుంధతి నగర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఏరియాలో ప్రచారం నిమిత్తం టీడీపి నాయకులు వట్టంనారాయణ దొర, పుచ్చకాయల శంకర్, మల్లీది లోకేష్, సూర రాజు, సుర సుధాకర్, పెంటల వెంకటేష్, నాగేశ్వరరావు, చందర్రావు, పూర్ణ, గౌస్యాబేగం ఆర్కే రాము, మరియు వార్డు సభ్యులు, సమసింగారం ఆరో వార్డు అభ్యర్థి దొడ్డి సరోజినీ, ఏడవ అభ్యర్థి కల్కి నాగమణి, ఎనిమిదో వార్డ్ అభ్యర్థి చావ శ్రీదేవి, పదకొండవ వార్డు అభ్యర్థి దారపునేని హరి, 12వ వార్డు అభ్యర్థి మిట్టపల్లి మహేష్, 13 వ అభ్యర్థి మిట్టపల్లి విజయలక్ష్మి,తొమ్మిదో వార్డ్ అభ్యర్థి బచ్చల సోమేష్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# నా రూటే సపరేటు.. ఏ అధికారి నా దగ్గరికిరారు







**-హాస్పటల్ సీజ్ చేసిన తెరిపించడం తెలుసు..**
**-నోటీస్ ఇస్తే భయపడతాన..**
**-ఏన్కూరూ మండలంలో ఓ మాయ డాక్టర్ కథ.తల్లాడ**
**-ఓ మంత్రి తో మాట్లాడిస్తా..**
**-డబ్బులు ఇచ్చి సెటిల్ చేస్తా అనడం గమనార్హం..**

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 7 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఏన్కూర్ మండలంలోని గాయత్రి హాస్పిటల్ పేరిట అమాయక ప్రజలకు కుచ్చుటోపి ఎటువంటి అర్హతలు లేకుండా వైద్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఇంతలా జరుగుతున్న పట్టించుకోని మెడికల్ యంత్రాంగం తాత్కాలిక నోటీసు ఇవ్వడం అందిన కాడికి పుచ్చుకోవడం జరుగుతుంది దీనిని ఓ వార్త కథనంలో ప్రచురించగా డిహెచ్ఎంఓ వివరణ కొరకు నోటీస్ అంటించగా ఇప్పటివరకు వివరణ ఇవ్వకపోగా వైద్యం మాత్రం అదే తంతుగగా నిర్వహించడం జరుగుతున్న దీనిపై ఎటువంటి చర్య తీసుకోవడం లేదు అధిక స్టెరాయిడ్లు ఇవ్వడం యాంటీబయోటిక్ మరియు వివిధ రకాల క్రీములు తెప్పించి ఒంటిపై మచ్చలు తగ్గుతాయని అమాయక ప్రజలను పీడించడం జరుగుతుంది లోకల్ ఓపీలు మాత్రం చూడడంట ఇంస్టాగ్రామ్ లో వీరంగం ఫేస్బుక్లో ప్రచారం వాట్సాప్ లో వైద్యం ఇంతలా జరుగుతున్న మెడికల్ యంత్రాంగం పట్టించుకోని వైనం ఎవరైనా అతనిని ప్రశ్నించగా డబ్బులు ఇస్తానన్నడం గమనార్హం. గత కొంతకాలంగా ఓ ఎంబిబిఎస్ ను అడ్డుపెట్టుకొని దందా సాగించాడు ఆమె అక్కడ లేకున్నా ఆయనే వైద్యం చేసేవాడట వచ్చిన ఎంబీబీఎస్ కి కూడా ఎటువంటి స్పెషలైజేషన్ లేకుండా బట్టతలపై వెంట్రుకలు రప్పించడం స్కిన్ ప్రాబ్లమ్స్ చూడడం జరిగింది దీనిపై వార్తలు వెల్లువెత్తుగా ఆమె అక్కడ నుంచి వెళ్ళింది ఆమె అక్కడ నుంచి వెళ్లగా కొత్తగూడెం నుంచి మరో వైద్యుని ఇక్కడకు రప్పించి ప్రతి ఆదివారం ఆయనతో వైద్యం నిర్వహించారు మిగిలిన సమయంలోఆయన వైద్యం చేసేవాడట ఇంతలా జరుగుతున్న అధికారులు మాత్రం నామమాత్రంగా చూసి చూడనట్టు వ్యవహరించడం జరుగుతుంది. పత్రికలో ప్రచురించిన వారిని బెదిరించడం నాకు ఎమ్మెల్యే తెలుసు మినిస్టర్ తో ఫోన్ చేపిస్తా రాజకీయ అండదండలు ఉన్న నాకేం భయం ఎవరు ఏం చేసినా నన్ను ఆపేది ఎవరు అంటున్న కొల్లి శెట్టి నరేష్ కనీస విద్యార్హత కూడా లేకున్నా వైద్యం మాత్రం కార్పొరేట్ లెవెల్ హైదరాబాద్ మరియు బెంగళూరు దూరప్రాంతాల నుంచి వచ్చేటువంటి పేషెంట్లు దీనిని గమనించి ఇక్కడకు వైద్యానికి రాకూడదని విన్నపం ఈయన అధిక మొత్తంలో స్టెరాయిడ్స్ యాంటీబయోటిక్స్ మరియు ఇతర క్రీములు వాడించి వాటి పవర్ ఉన్నంతవరకు కొంతవరకు తగ్గి మళ్లీ రిపీట్ అవ్వడం జరుగుతుందట ఇలా జరిగిందని హాస్పటల్ కు వచ్చిన వ్యక్తులను మీరు సరియైన పత్యం చేయలేదని నమ్మ పలికిస్తూ మళ్ళీ వారి నుంచి డబ్బులు దండుకోవడం విశేషం ఈయన వైద్యం మాత్రం సోషల్ మీడియా అయిన ఇంస్టాగ్రామ్ వాట్సాప్ ఫేస్బుక్లో అబద్ధపు పోస్టులు పెట్టడం వచ్చిన పేషంట్లను వారి నుంచి హిస్టారీతిలో వీడియోలు తీపించి పోస్ట్ చేయించి వైద్యం నిర్వహిస్తున్న ఏన్కూర్ మండల మాయా డాక్టర్. ఎక్స్పైర్ అయిన మందులను పంచడం వాటిని సమాజ సేవ చేస్తున్నానని నమ్మ పలికించడం ఆయనకు అలవాటు సమాజ సేవ చేస్తున్నారని గాయత్రీ హెల్పింగ్ హాండ్స్ పేరిట కుచ్చుటోపి. ఆయన కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు వాడటం వల్ల మండల ప్రజల్లో వారికి ఉన్న ఇమేజ్ దెబ్బ తినడం జరుగుతుంది దీనిని దృష్టిలో ఉంచుకొని వారు కూడా దీనిపై నిగా ఉంచాల్సిందిగా తెలపడం జరుగుతుంది ఈయన పెట్టే ఇంస్టాగ్రామ్ రీల్స్ వలన అమెరికా మరియు ఇతర దేశాల నుంచి కూడా ఈయనకు ఫోన్ కాల్స్ వస్తాయట ఆన్లైన్లో వైద్యం నిర్వహించి వారి నుంచి లక్షల్లో దండుకుంటున్న పట్టించుకోని యంత్రాంగం ఆయన మందులు ఆయనే తయారు చేస్తాడటా ఎక్కడి నుంచో క్రీమ్స్ తెప్పించడం వాటికి ఎటువంటి లేబుల్స్ ఉండకపోవడం నైట్ క్రీమ్ డే క్రీమ్ అనే రెండు పేర్లు తో జనానికి విక్రయించడం ఆ క్రీమ్ హాస్పిటల్ వెనుక బాగాన ఆయనే చిన్నచిన్న డబ్బాలతో నింపి అమాయక జనానికి ఇవ్వడం జరుగుతుంది ఆయన హాస్పిటల్ లో ఓపి రాసేది ఒకరు లోనికి పంపించేది ఒకరు వైద్యం చేసేది మరొకరు అంచలంచలుగా కార్పొరేట్ కి దీటుగా వైద్యం అందిస్తున్న ఘనుడు దీనిపై ఏన్కూరు మండలంలో ఎవరిని అడిగిన కథలలో వివరించడం జరుగుతుంది. ఈయన టార్గెట్ 100 కోట్లట ఒకరోజు కౌంటర్ మూడు నుంచి నాలుగు లక్షలు ల్యాబ్ 40000 మరియు ఇతర మార్గాల ట్రీట్మెంట్ ద్వారా 20 నుంచి 60000 దండుకుంటాడట దీనిపై ఎవరైనా ప్రశ్నించగా రాజకీయ అండదండలు ఉన్నాయని అడిగినవారు బెదిరిస్తున్నారని మాట్లాడటం గమనార్హం దీనిపై కలెక్టర్ స్పందించి డి హెచ్ఎంఓని వివరణ ఇవ్వవలసిందిగా మండల ప్రజలు కోరుకుంటున్నారు అబద్ధపు ప్రచారాలైన సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ వాట్సాప్ లను ఫేస్బుక్ బ్యాన్ చేయించాల్సిందిగా మనవి ఇటువంటి పోస్టు నమ్మి వైద్యం కొరకు ఇక్కడకు ఎవరు రావద్దని కనీసం 10 కూడా పాస్ కాకుండా వైద్యం ఎలా అని మండల ప్రజలు మాట్లాడడం విశేషం

# కొత్తపేట్ ఎన్నికల క్షేత్రం: మార్పు వైపు 'ఉంగరం' గుర్తు

**- గున్నాల ప్రసాద్ గౌడ్ భవిష్యత్తు పై ఆశలు!**

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 07:

కొత్తపేట్ గ్రామ పంచాయతీలో ఈసారి ఎన్నికలు కేవలం పదవి కోసం పోరాటం కాదు, నూతన శకానికి, పాత విధానాలకు మధ్య జరుగుతున్న ప్రజా పోరాటంగా మారింది. ముఖ్యంగా, సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గున్నాల ప్రసాద్ గౌడ్ (ఉంగరం గుర్తు నంబర్ 1) గ్రామంలో బలమైన మార్పు ఆకాంక్షను రేకెత్తిస్తున్నారు. యువతరం ఆకాంక్షలకు ప్రతిబింబం: గున్నాల ప్రసాద్ గౌడ్ ఈసారి ఎన్నికల్లో యువత, విద్యావంతులు మరియు మార్పును కోరుకునే వర్గాల నుంచి అపూర్వమైన మద్దతును కూడగట్టుకుం టున్నారు. గ్రామంలో పేరుకుపోయిన సమస్యలు, పారదర్శకత లోపం వంటి వాటికి వ్యతిరేకంగా ఆయన చేస్తున్న ప్రచారం ప్రజలను ఆలోచింపజేస్తోంది. ఆయన ఎన్నికల గుర్తు 'ఉంగరం' ఇప్పుడు కొత్తపేట్‌లో నమ్మకానికి, నిబద్ధత కు ప్రతీకగా మారింది. అభ్యర్థి వ్యక్తిత్వం రాజకీయ



బలం: ఈ ఎన్నికల్లో రాజకీయ బలాన్ని, సంప్రదాయ వర్గాల మద్దతును దాటి, గున్నాల ప్రసాద్ గౌడ్ వ్యక్తిత్వం మరియు సేవ చేయాలనే తపన ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. యువత నుంచి వృద్ధుల వరకు, ఆయన ప్రసంగాలు, హామీలు ఎంతో నమ్మకాన్ని కల్పిస్తున్నాయి. ఈసారి ఓటు కేవలం అభ్యర్థికి కాకుండా, మెరుగైన భవిష్యత్తుకు పడు తుందని ఆయన మద్దతుదారులు బలంగా విశ్వసిస్తు న్నారు. చివరి అస్త్రంగా ప్రజా వాగ్దానం: తన ప్రచార ముగింపు దశలో గున్నాల ప్రసాద్ గౌడ్ ప్రజల ముందు వినయంగా తమ లక్ష్యాన్ని ప్రకటించారు. "నాకు అధికారం ముఖ్యం కాదు, కొత్తపేట్ అభివృద్ధి మాత్రమే నా నినాదం. ఈ ఎన్నికల్లో మీరు నాపై ఉంచిన నమ్మకం నిరుపయోగం కాదు. నా గెలుపు అనేది ఈ గ్రామంలోని ప్రతి ఒక్కరి ఆశల సాకారం. ఇచ్చిన మాట నిలబెట్టుకొని, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను. నా సేవలు ఎల్లప్పుడూ మీకు అందు బాటులో ఉంటాయి." కొత్తపేట్‌లో అభివృద్ధి వైపు వేయబోయే మొదటి అడుగు ఏమవుతుందనే ఉత్కంఠతో గ్రామమంతా ఎన్నికల ఫలితాల కోసం ఆశగా ఎదురుచూస్తోంది. ఈ 'ఉంగరం' గుర్తు గ్రామ పంచాయతీలో సరికొత్త 'శకం'ను తెస్తుందో లేదో తెలియాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాలి.

## 'కత్తెర' పదునుతో పొనకల్ తలరాత మారుస్తా! మహిళా అభ్యర్థి దర్శనాల అనసూయ మల్లేష్ సంచలన హామీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 07:

పొనకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచిన మహిళా శక్తి, శ్రీమతి దర్శనాల అనసూయ మల్లేష్ గారు, తమ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఆమె ఎన్నికల గుర్తు లి'కత్తెర'లిను ప్రస్తావిస్తూ చేస్తున్న ప్రచారం గ్రామమంతా చర్చనీయాంశమైంది. అనాదిగా పేరుకుపోయిన గ్రామ సమస్యలను కత్తెరతో కట్‌చేసి, అభివృద్ధికి కొత్త మార్గాన్ని వేస్తానని ఆమె గ్రామస్తులకు ఉద్వేగభరితమైన హామీ ఇచ్చారు. ఇనుప సంకల్పం కత్తెర గుర్తు "ఇన్నాళ్లుగా మన గ్రామం అభివృద్ధిలో వెనుకబడి ఉంది. సరైన తాగునీరు లేదు, వీధుల్లో చీకటి, పారిశుద్ధ్య లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలకు ఫుల్‌స్టాప్ పెట్టే సమయం వచ్చింది. కత్తెర కేవలం గుర్తు కాదు, అది నా నిర?యాత్మక సంకల్పానికి చిహ్నం. గ్రామ అభివృద్ధికి అడ్డుగా ఉన్న ప్రతి అడ్డంకిని ఈ కత్తెర గుర్తుతో కట్ చేసి పారేస్తాను" అని అనసూయ మల్లేష్ గారు తమ ప్రసంగంలో



స్పష్టం చేశారు. ఆమె ప్రచారం సందర్రేగా మహిళలు, యువత స్వఛ్ఛందంగా తరలివచ్చి ఆమెకు మద్దతు తెలుపుతున్నారు. ఒక మహిళ సర్పంచ్ అయితేనే, తమ కష్టాలు, ఇంటింటి సమస్యలు పరిష్కారమవుతాయని మహిళా ఓటర్లు అభిప్రాయ పడుతున్నారు. అనసూయ మల్లేష్ ప్రధాన నినాదాలు: 'కత్తెర' గుర్తుకు ఓటు -- కటింగ్‌గా అభివృద్ధికి బాట! మా ఆడబిడ్డ -- మన గ్రామ భవిష్యత్తు! పొనకల్‌కు పట్టిన పీడ వదలాలంటే -- 'కత్తెర'కే మీ ఓటు! సేవ చేయడానికే వచ్చాను: "గ్రామ సేవ కోసం నా జీవితాన్ని అంకితం చేస్తాను. అధికారం




లోకి వచ్చాక, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పని చేస్తానని హామీ ఇస్తున్నాను. ప్రతి రూపాయి గ్రామాభివృద్ధి కోసమే ఖర్చు అవుతుంది. మార్పును, మెరుగైన భవిష్యత్తును కోరుకునే ప్రతీ ఒక్కరు, మేధోమథనం చేసి, నా 'కత్తెర' గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేయాలని, పొనకల్ గ్రామ అభివృద్ధికి మీ వంతు చేయూత ఇవ్వాలని కోరుకుంటున్నాను" అని అనసూయ మల్లేష్ గారు గ్రామాభిమానులను ఉద్దేశించి విజ్ఞప్తి చేశారు.

## పొనకల్ గ్రామ పంచాయతీ ఎన్నికలు: ఉంగరం మెరుపు - గెలుపు మాదే అంటున్న జక్కు సుష్మ భూమేష్ టీం!



తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 07:

మరో నాలుగు రోజుల్లో జరగనున్న పొనకల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల యుద్ధం రసవత్తరంగా మారింది. ఈసారి ఎన్నికల బరిలో ఉన్న కీలక అభ్యర్థి, జక్కు సుష్మ భూమేష్, తమ మద్దతు దారులతో కలిసి గ్రామంలో సుడిగాలి ప్రచారం నిర్వహిస్తున్నారు. వారి ఎన్నికల గుర్తు "ఉంగరం" ప్రస్తుతం పొనకల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఉంగరం గుర్తుకే ఓటు -- ప్రతి గడపకూ సుష్మ పలకరింపు డిసెంబర్ 11న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో, జక్కు సుష్మ భూమేష్ టీమ్ ప్రచారాన్ని ఓ పండుగ వాతావరణంలో కొనసాగిస్తోంది. సెంటిమెంట్ పాయింట్: 'ఉంగరం' గుర్తు స్థిరత్వం, నమ్మకం, మరియు బంధాన్ని సూచిస్తుందని, తాము గ్రామ ప్రజలతో అదే బంధాన్ని కోరుకుంటున్నామని సుష్మ వివరించారు. ప్రధాన హామీలు: గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పారదర్శక పాలన అందించడం వంటి అంశాలపై ఆమె గట్టిగా హామీ ఇస్తున్నారు. ప్రచారం తీరు: ఇంటింటికీ తిరుగుతూ, వృద్ధుల పాదాలకు నమస్కరించి, మహిళలను పలకరించి, యువతను ఆత్మీయంగా ఆహ్వానిస్తూ వ్యక్తిగత సంబంధాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. జక్కు సుష్మ భూమేష్ మాటల్లో: "మన గ్రామ సమస్యలను తీర్చే సత్తా, సంకల్పం మాకే ఉంది. ఏళ్ల తరబడి పరిష్కారం కాని మీ సమస్యలకు 'ఉంగరం' గుర్తుతో ఒక స్థిరమైన పరిష్కారాన్ని ఇవ్వడానికి వచ్చాను. మీ ఆశీస్సులు, ఆదరణ మాకు చాలా ముఖ్యం. ఉంగరం గుర్తుకే మీ ఓటు వేసి, మన గ్రామానికి కొత్త వెలుగు తీసుకురండి." చివరి అంకంలో ప్రచార వ్యూహాలు ఎన్నికలకు రోజులు దగ్గరపడుతున్న కొద్దీ, ఇతర అభ్యర్థులతో పాటు సుష్మ భూమేష్ టీమ్ కూడా తమ వ్యూహాలకు పదును పెడుతోంది. ఓటర్లను ప్రభావితం చేసే చివరి ప్రయత్నాలు, కీలక వర్గాల మద్దతు కూడగట్టేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రజల నాడిని పట్టుకుని, వారి ప్రధాన అవసరాల చుట్టూ తమ ప్రచారాన్ని కేంద్రీకరించడం సుష్మ టీమ్ ప్రధాన బలం. డిసెంబర్ 11న పొనకల్ ప్రజలు ఎవరిని తమ నాయకుడిగా ఎన్నుకుంటారో, 'ఉంగరం' గుర్తు మెరుపు సర్పంచ్ పీఠాన్ని దక్కించుకుంటుందో లేదో తెలియాలంటే ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.

## వైభవంగా మార్కండేయ స్వామికి హెూమం యజ్ఞం,





తెలంగాణ పత్రిక డిసెంబర్ 7 దండేపల్లి

దండేపల్లిలో పద్మశాలి భవనంలో శ్రీభక్త మార్కెండేయస్వామి ఆలయ 4వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో మహా హెూముయజ్ఞం పూరహెూతి, ప్రత్యేక పూజలను వేద మంత్రోచ్చర ణతో వైభోపేతంగా జరిపించారు. భీమండి చెందిన పురోహితులు జంజిరాల నంబయ్య, ఆలయ అర్చకులు సాంబారి కిషన్ల ఆధ్వర్యంలో గణపతి, గౌరీపూజ, స్వస్తీవాచనము, నిత్య ఆరాధన, పుణ్యాహవాచనము. హారతి మంత్రపుష్పం,మహాశీర్వచనం,మహాప్రసాద వితరణప్రత్యేక వార్షికోత్సవ పూజలను వందలాది మంది భక్త జనం మధ్య నిర్వహించారు. ఆలయంలో కలమడుగు చెందిన జొన్నల శంకరయ్య బృందం వారిచే భగవద్గీత పా రాయణం చేపట్టారు. భక్తులు మార్కెండేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన వితరణ చేపట్టారు. కార్యక్రమంలో దండేపల్లి పట్టణ అధ్యక్షుడు నోడ్బాల శంకర్. మండల అధ్యక్షుడు వంగ శంకరయ్య మండల,పట్టణ పద్మశాలి సంఘం నాయకులు, కమిటి సభ్యులు, పద్మశాలి కులబంధువు. లు. భక్తులు పాల్గొన్నారు.

## యువజన సంఘం యువకుల ఆర్థిక సహాయం

**– ఆపదలో తోడుంటామంటున్న యువకులు**



పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్07:(తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన అంబేద్కర్ ఆదర్శ యువజన సంఘం యువకులు ఆదివారం గ్రామంలోని ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. సంఘం వినోద-ప్రభాకర్ దంపతులు ఇటీవల మృతి చెందగా వారిద్దరూ చిన్నారులు దీపిక, అంజలి అనాథలయ్యారు. కాగా వారికి యువజన సంఘం తరఫున రూ.4 వేలు అందించారు. అలాగే కుటుంబ పెద్దయిన ఎరుకల ఎల్లయ్య మృతి చెందగా వారి కుటుంబానికి రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు వెంకటేశం, ఉపాధ్యక్షుడు కృష, జనరల్ సెక్రటరీ ప్రసాద్, బాబు, సభ్యులు మచ్చేందర్, భాగయ్య, దశరథ్, శేఖర్, బన్నీ, భాను, శ్రీశైలం, సురేష్, అనిల్, శ్రీకాంత్, స్వామి,జాను తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి ఛాన్స్ ఇచ్చి చూడండి.. గ్రామ అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా..!

**– పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటాం..**

**– కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎలకేటి భరత్**



మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 7:(తెలంగాణ పత్రిక):-

ఒకసారి ఛాన్స్ ఇచ్చి చూడండి పుట్టిన ఊరు రణం తీర్చుకుంటా, మార్పు అంటే ఏమిటో మీ కండ్ల ముందే చూపిస్తానని లక్ష్మీదేవిగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎలకేటి భరత్ అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులతో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ... నేను పుట్టిన గడ్డకు రుణం తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలని, ఒక్కసారి సర్పంచిగా నన్ను ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధిని మీ కండ్లకు చూపిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఎవరైనా ఇలానే మాట్లాడతారని అనుకోవద్దు, ఒక్కసారి నన్ను ఆశీర్వదించి చూడండి మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎలా నిలబెట్టుకుంటానో మీరే చూస్తారు కదా అన్నారు. అందరూ నాయకులు వేరు నేను వేరు నేనేదో ఊరుని అడ్డం పెట్టుకొని సంపాదించాలని ఉద్దేశంతో ఈ అవకాశాన్ని అడగడం లేదన్నారు. నేను చిన్నప్పటి నుండి చూస్తున్నా గ్రామంలో చేయవలసినటువంటి అభివృద్ధి ఇప్పటికీ అలానే ఉండిపోతుంది అన్నారు. అప్పుడప్పుడు నాకు మనసుకు అనిపిస్తూ ఉంటుంది గెలుస్తారు అభివృద్ధిని మర్చిపోతారు ఎందుకు అని అనిపిస్తుంది. నేను సర్పంచిగా ఉంటే గ్రామంలో ఎలా అభివృద్ధి చేయాలో అనుకున్నాను అంతకు మించి అభివృద్ధిని చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ వెంకటేష్ గౌడ్ ఎలక్ట్రికల్ స్కూటీ ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 7:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్ చైర్మన్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్ అథెర్ చార్జింగ్ స్కూటీనీ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు దిలావర్ పూర్ సర్పంచ్ అభ్యర్థి బెజ్జం సాయి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల వారి చేతుల మీదగా ప్రారంభించడం జరిగినది. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ యొక్క స్కూటీని ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొనడం జరిగినది.

# కొత్తపేట్ క్షేత్రం మాజీ సర్పంచ్‌కు 'లేడీస్ పర్స్' అస్త్రం - అనుభవంపైనే ఓటర్ల దృష్టి!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 07:

కొత్తపేట్ గ్రామ పంచాయతీ ఎన్నికల సమరం రోజురోజుకూ మరింత రసవత్తరంగా మారుతోంది. ఈ పోరులో ఆకర్షణీయమైన గుర్తులు, నినాదాలతో పాటు, అభ్యర్థుల గత అనుభవం కూడా ప్రధాన అంశంగా మారింది. ముఖ్యంగా యువ సంచలనం, మాజీ సర్పంచ్ అభ్యర్థి మాలవత్ ప్రేమ్ సింగ్ తన ప్రత్యేకమైన ఎన్నికల గుర్తు 'లేడీస్ పర్స్' (నంబర్ 5) ను అస్త్రంగా చేసుకుని గ్రామంలో ప్రచార సునామీ సృష్టిస్తున్నారు. మాజీ పాలకుడికి మరో అవకాశం గతంలో సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం ప్రేమ్ సింగ్‌కు ఈ ఎన్నికల్లో తిరుగులేని బలాన్నిస్తోంది. తాను గత పాలనలో చేసిన అభివృద్ధి పనులను, పూర్తి చేయలేకపోయిన పనుల వివరాలను ఓటర్లకు వివరిస్తూ, వాటిని పూర్తి చేయడానికి మరో అవకాశం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ప్రేమ్ సింగ్ తరపున ప్రచార బృందాలు గ్రామంలో హోరెత్తిస్తూ... "అనుభవం ఉన్న నాయకుడు, నమ్మకస్తుడు! మాజీ




సర్పంచ్ మాలవత్ ప్రేమ్ సింగ్. లేడీస్ పర్స్ నంబర్ 5 మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి!" అనే కొత్త నినాదంతో ముందుకు సాగుతున్నారు. ఆయన అనుభవంతో కూడిన నాయకత్వాన్ని కొనసాగించాలనే అంశంపైనే గ్రామ ప్రజల చర్చ మళ్లింది. హామీలకు అనుభవం జోడింపు గతంలో సర్పంచ్‌గా చేసిన వ్యక్తిగా, ప్రేమ్ సింగ్ తన హామీలకు మరింత పటిష్టత చేకూరు స్తున్నారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన తన గత పాలనలో మొదలైందని, వాటిని పూర్తి చేయడమే తన తక్షణ లక్ష్యమని తెలిపారు. 'లేడీస్ పర్స్' గుర్తు ఎంపికపై ఆయన మరోసారి స్పందిస్తూ, "నేను సర్పంచ్‌గా ఉన్నప్పుడు మహిళా సాధికారతకు పునాది వేశాను. ఈసారి, 'పర్స్'గుర్తుతో వారికి ఆర్థిక భద్రత, స్వావలంబన కల్పించే ప్రత్యేక కార్యక్రమాలు చేపడతాను.గతంలో మాదిరిగానే, నిధుల విని యోగంలో పారదర్శకతకు పెద్దపీట వేస్తాను" అని హామీ ఇచ్చారు. అభ్యర్థి: మాలవత్ ప్రేమ్ సింగ్ ఎన్నికల గుర్తు: లేడీస్ పర్స్ (నంబర్ 5) బలం: గతంలో సర్పంచ్‌గా చేసిన అనుభవం ప్రధాన నినాదం: అనుభవజ్ఞుడికి పట్టం కట్టి, అభివృద్ధిని కొనసాగించండి! ఇతర అభ్యర్థులు గట్టిపోటీని ఇస్తున్నప్పటికీ, ప్రేమ్ సింగ్ యొక్క అనుభవం, సరికొత్త 'లేడీస్ పర్స్' ప్రచారం కలగలిసి కొత్తపేట్ పంచాయతీ ఎన్నికల ఫలితాల పై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో చూడాలంటే పోలింగ్ రోజు వరకు వేచి చూడాల్సిందే.

# రాజ్యాధికారమే లక్ష్యం పోనకల్ సర్పంచ్ బరిలో 'లా బ్యాట్' గుర్తుతో సులువ శైలజ జనార్దన్ పోరాటం

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 07:

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పోనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ఈసారి కేవలం సాధారణ ఎన్నికలుగా కాకుండా, బీసీ (వెనుకబడిన కులాల) వర్గాల రాజ్యాధికార కాంక్షకు నిదర్శనంగా మారుతున్నాయి. "పోరాడితే పోయేదేమిటి? బానిస సంకెళ్లు తప్ప!" అనే బలమైన నినాదంతో, బీసీ మహిళా అభ్యర్థిరాలు సులువ శైలజ జనార్దన్ సర్పంచ్ బరిలో నిలబడి, పోరాట స్ఫూర్తిని రగిలిస్తున్నారు. ఆమెకు ఎన్నికల గుర్తుగా 'లా బ్యాట్' (బ్యాట్) కేటాయించబడింది. బీసీలే కీలకం: పోనకల్ ఓటరు లెక్కలు! పోనకల్ గ్రామపంచాయతీ ఓటర్ల సంఖ్య సుమారు 8,000 వరకు ఉంది. సర్వే వివరాల ప్రకారం ఇక్కడ సబ్బండ కులాలకు చెందిన బీసీ ఓటర్లు దాదాపు 4,000 మంది ఉన్నారు. ఎస్సీ/ఎస్టీ ఓటర్లు సుమారు 2,500 మంది కాగా, ఓసీ (అగ్రవర) ఓటర్లు సుమారు 1,500 మంది ఉన్నారు. ఈ సంఖ్యాబలం దృష్ట్యా, బీసీల ఓటు బ్యాంకు ఈ ఎన్నికలో నిరయాత్మక శక్తిగా నిలవనుంది. గతంలో ఒత్తిళ్ల కారణంగా నామినేషన్లు ఉపసంహరించుకున్న ఘటనలు ఉన్నప్పటికీ, శైలజ జనార్దన్ మాత్రం బీసీల ఐక్యత కోసం అభ్యర్థిగా స్థిరంగా నిలబడ్డారు. అగ్రవరాల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాటం! జనరల్ స్థానాల్లో అగ్రవరాల నాయకులు తమ కులానికి సంబంధించిన వ్యక్తులను బలవంతంగా నిలబెట్టడం, అధికార మదంతో,



డబ్బు, పలుకుబడితో బీసీలను అణిచివేసే ప్రయత్నాలు చేస్తున్నారని శైలజ జనార్దన్ తీవ్రంగా విమర్శించారు."పార్టీల జెండాల వెంట పరుగెత్తి,కుల గౌరవాన్ని వదులుకుంటున్న బానిస మనస్తత్వం వల్లే బీసీలు ఓడిపోతున్నారు. ఓటు బ్యాంకు బలంగా ఉన్నా, రాజ్యాధికార కాంక్ష ఉన్న అగ్రవరాల కింద బలహీనవర్గాలు ఓడిపోతున్నారు." సర్పంచ్ ఎన్నికల లో పార్టీల ప్రమేయం లేకపోయినా, అగ్రవరాల కుట్రలతో బీసీలను ఓడించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ధ్వజమెత్తారు. బీసీల ఐక్యతే రాజ్యాధికారం: శైలజ జనార్దన్ పిలుపు బీసీల ఐక్యతకు పిలుపునిస్తూ, శైలజ జనార్దన్ కీలక వ్యాఖ్యలు చేశారు: పార్టీల జెండాలు వదిలి, సబ్బండ బీసీ కుల జెండాలను భుజంపై మోద్దాం. నిజమైన బీసీ సర్పంచ్ అభ్యర్థి తలచుకుంటే ఎలా ఉంటుందో ఈ ఎన్నికలలో నిరూపించాలి. బీసీలు ఐక్యమై, అగ్రవరా?ల ఆధిపత్యాన్ని తిప్పికొట్టాలి. కులాన్ని, కుల గౌరవాన్ని వదిలి అగ్రకులాల పార్టీల వెంట పరిగెత్తేవారిని బీసీ జాతి ద్రోహులుగా గుర్తిస్తుందని ఆమె హెచ్చరించారు. సబ్బండ బీసీ కులాల ఓటర్లు,



పార్టీలకు అతీతంగా పోరాడే పటిమ ఉన్న తనలాంటి అభ్యర్థి వెంటే ఉంటారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. సులువ శైలజకు మద్దతుగా ప్రచారంలో జాన్సన్ నాయక్ సులువ శైలజ జనార్దన్‌కు మద్దతుగా ఖానాపూర్ కాంసెన్సీ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ జాన్సన్ నాయక్ ఆదివారం మధ్యాహ్నం పోనకల్ గ్రామ పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. పార్టీలో పనిచేసిన వారికి మంచి గుర్తింపు, అన్ని పదవులు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం పోనకల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో బీసీ, ఎస్సీ, ఓసీ వర్గాల అభ్యర్థులు బరిలో ఉండటంతో, గ్రామ ప్రథమ పౌరుడిగా ఎవరు నిలుస్తారనే దానిపై పోనకల్ ఓటర్లలో తీవ్ర చర్చ జరుగుతోంది. బీసీ అభ్యర్థిరాలిగా నిలబడిన శైలజ జనార్దన్ తన 'లా బ్యాట్' (నెం.3) గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బీసీ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

# మంచిర్యాల జిల్లాలో ఎన్నికల భద్రతకు "ఆపరేషన్ సంకల్పం": ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు



తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 07:

జన్నారం/మంచిర్యాల: గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు మంచిర్యాల జిల్లా పోలీసు యంత్రాంగం 'ఆపరేషన్ సంకల్పం' పేరుతో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. ఎన్నికలలో ఎటువంటి అక్రమాలకైనా, ఓటర్ల ప్రలోభాలకైనా తావు ఇవ్వబోమని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. శనివారం రోజున మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ ఎన్నికల పర్యవేక్షణను స్వయంగా ప్రారంభించారు. జన్నారం కేంద్రంగా ఫ్లాగ్ మార్చ్ ద్వారా బలోపేతం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచేందుకు, భద్రతా ఏర్పాట్లను ప్రదర్శించేందుకు శనివారం నాడు జన్నారం మండల కేంద్రంలో పోలీసులు శక్తివంతమైన ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్‌ల నేతృత్వంలో ఈ బృందం జన్నారం నుండి పొనకల్ రహదారిపై కవాతు చేసింది. డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించడం తమ ప్రధాన కర్తవ్యమని, శాంతి భద్రతల విషయంలో రాజీ పడబోమని ఆయన ప్రకటించారు. "18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడూ తన ఓటు హక్కును నిర్భయంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలి. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి ప్రయత్నించేవారిపై, లేక ఏదైనా అక్రమాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాము." అని డీసీపీ హెచ్చరించారు.కీలక ఆదేశాలు: విజయోత్సవ ర్యాలీలకు నిరాకరణ: ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతి లేదని డీసీపీ స్పష్టం చేశారు. నియమావళి పాటించాలి: ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలి అని డిసిపి పేర్కొన్నారు. డయల్ 100 వినియోగం: అక్రమ మద్యం, నగదు, బహుమతులు పంపిణీ చేయడం, లేక ఎవరైనా ఓటర్లను భయపెట్టడం



లాంటి చర్యలు గమనిస్తే తక్షణమే పోలీస్ కంట్రోల్ రూమ్ డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రమణమూర్తి, ఎస్సైలు అనూష, తహిసుద్దీన్ సహా భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కవ్వాల్లో సున్నిత పోలింగ్ కేంద్రాల తనిఖీ ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా డీసీపీ భాస్కర్ ఆదివారం మధ్యాహ్నం జన్నారం మండలంలోని సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కవ్వాల్ హాస్టల్ తండా, బంగారు తండా, కిష్టాపూర్, దేవుని గూడా వంటి ఏజెన్సీ గ్రామాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల భద్రతను, ఏర్పాట్లను క్షుణ?ంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. "ప్రశాంత వాతావరణం, పారదర్శక ఎన్నికలు మా లక్ష్యం. ప్రజలు ఎలాంటి భయం లేకుండా ఓటు వేయాలి" అని డీసీపీ మరోసారి ఉద్ఘాటించారు. ఈ తనిఖీల్లో సీఐ రమణమూర్తి, ఎస్సై అనూష తదితరులు పాల్గొన్నారు. జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు, గస్తీ పెంపు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలను అడ్డుకునేందుకు పోలీస్ బలగాలు విస్తృత తనిఖీలు చేస్తున్నాయి. నిఘా: ఓటర్లను ప్రభావితం చేసేందుకు తరలించే నగదు, అక్రమ మద్యం, ఉచిత బహుమతుల రవాణాపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పటిష్ట బందోబస్తు: సరిహద్దు ప్రాంతాలతో పాటు, మారుమూల గ్రామాలు, ముఖ్య రహదారులు, ప్రధాన కూడళ్ళ వద్ద తాత్కాలిక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి 24 గంటల పహారా నిర్వహిస్తున్నారు. మొత్తం మీద, మంచిర్యాల జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పోలీసు యంత్రాంగం అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. నిబంధనల ఉల్లంఘనల పై కఠినంగా వ్యవహరించడానికి సిద్ధంగా ఉండటంతో, రాబోయే ఎన్నికలు ప్రశాంతం గా జరుగుతాయనే భరోసా కలుగుతోంది.

# కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి

**- గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా**
**- సర్పంచ్ అభ్యర్థి పవర్ శివానంద విద్యాధర్**

పోతంగల్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 7.

పోతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ కత్తెర బ్యాలెట్ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారం సందరరేగా సర్పంచ్ అభ్యర్థి పవర్ శివానంద విద్యాధర్ గ్రామస్తులతో ఓటర్లతో మాట్లాడుతూ పలు సమస్యలపై అనుభవం కలిగిన వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నానని గ్రామస్తులకు ఓటర్లకు తెలిపారు. గ్రామ సమస్యలను గ్రామంలో ఉన్న పలు కాలనీలలో సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని



హామీలను ఇస్తూ, కత్తెర గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు గ్రామ ప్రజలకు సర్పంచ్ శివానంద్ విద్యాధర్ కోరారు. గ్రామ స్తులందరూ ఆశీర్వదించి గ్రామానికి సేవ చెయ్యటానికి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాన్ని అభివృద్ధి పరచుటకు తనవంతుగా క ృషి చేస్తానని అన్నారు. 11వ. తేదీన జరగబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తు పై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రభుత్వం తరపున వివిధ సంక్షేమ పథకాలను గ్రామ పేద కుటుంబాలకు అందిస్తానన్నారు. యువకులకు వివిధ రంగాల్లో సంక్షేమ పథకాలు నా వంతుగా సహాయ సహకారాలు అందించుటకు ఎల్లవేళలా అందుబాటు లో ఉంటనన్నారు. ఈ ప్రచారంలో ఆయనకు మద్దతుగా నిలుచున్న వార్డు మెంబర్లు ఓటర్లు గ్రామ పెద్దలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**-వన దుర్గమ్మను దర్శించి తరించిన భక్త జనం**
**-మంజీరా లో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు**
**-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల వన దుర్గమ్మ క్షేత్రం**

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 07:(తెలంగాణ పత్రిక)

దేశంలోనే రెండవ వన దుర్గామాత ఆలయంగా .. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ మాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి.



ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్ అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న ఏడుపాయల్లో ఒక్కటైనా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు.పలువురు భక్తులు అమ్మవారికి డబ్బుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వన దుర్గాదేవి క్షేత్రం హెూరెత్తింది. వన దుర్గమ్మ.... దీవించవమ్మా.... అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

# ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాభివృద్ధి చేసి చూపిస్తా

**-సిపిఎం సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి**

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 7:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో సిపిఐ, సిపిఎం, పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి బ్యాట్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేయాలని యాద్గారిపల్లి గ్రామంలో తొలిరోజు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, వారు మాట్లాడుతూ యాదగిరిపల్లి గ్రామంలో హరిజన వాడలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం



చేయించినారని వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఐదు ఎకరాల స్థలములో 150 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చినరని వారన్నారు. ఇప్పుడు 80 ఇందిరమ్మ ఇండ్లు గ్రామానికి వచ్చాయని రేషన్ కార్డులు వచ్చినాయని సన్న బియ్యం కూడా వస్తున్నాయని వారన్నారు. సిపిఐ సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి బ్యాట్ గుర్తు మిత్రపక్షల అభ్యర్థులు 12 వార్డులలో 12 మంది అభ్యర్థులను అత్యధిక



మెజార్టీతో గెలిపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో అప్పన బోయిన వెంకటయ్య, కన్నే కంటి రామకృష్ణ, వస్కుల గోపి, ముడుసు పుల్లయ్య, బంటు రామస్వామి, బంటు రామచంద్రు, కొండేటి సోమరాజు, దేవరకొండ చంద్రమౌళి, ఎడ్ల సురేషు, వసకుల సురేష్, లింగంపల్లి నరసింహ, వి పరమేష్ రాములు, జనార్ధన్, సైదులు, సైదమ్మ, నాగమణి, ఎల్లమ్మ, పున్నమ్మ, రేణుక, భద్రమ్మ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో మూడు కాలనీల్లో ఓపెన్ జిమ్‌ల ప్రారంభం

**66 లక్షల వ్యయంతో ఏర్పాటు - ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 7 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం, కృషి డిఫెన్స్ కాలనీ, సింఫనీ కాలనీలలో రూ.66 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ప్రజల శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసానికి ఓపెన్ జిమ్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొత్తగా



అభివృద్ధి చెందుతున్న కాలనీలలో కూడా ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు కోసం నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్



యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కాలనీల అధ్యక్షులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు పోరాడుదాం

సంగారెడ్డి డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక)
న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ ప్రభు గౌడ్ మాట్లాడుతూ, 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు బీసీలు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల కోసం యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దని పోరాటాల ద్వారా లక్ష్యాలను సాధించవచ్చు అని ఆయన పేర్కొన్నారు. హైదరాబాదులో బలిదానం చేసుకున్నటువంటి విద్యార్థికి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడ లని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యమ స్ఫూర్తితో అసెంబ్లీకి వెళ్లి మన సత్తా ఏందో చాటి చెప్పుకుందాం, లేదంటే పార్లమెంట్కు వెళ్లి అక్కడ మన బీసీల ఐక్యత ఏందో చూపించుకుందాం, కానీ ఏ ఒక్క యువకులు గాని మరో విద్యార్థులు గాని ఆత్మ బలిదానాలు చేసుకోవద్దు అని ఆయన పిలుపును ఇవ్వడం జరిగినది. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ



రిజర్వేషన్లను తీసుకొని మన ఒక ఉద్యమాన్ని ఆపేది లేదు కనుక బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు మనం పోరాటం సాగించే వలసిన అవసరం ఉంది కావున ప్రతి పిలుపుమేరకు అందరూ హాజరై రిజర్వేషన్లు వచ్చేవరకు పోరాడుకుందాం అని ఆదివారం ఆయన పిలుపునిచ్చారు.

# సామజిక బాధ్యత టీమ్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)07/12 ఆదివారం

పేరు పవులన్న తండ్రి పేరు సవరన్నా బిజ్జారం గ్రామం మల్లకల్ మండలం గద్వాల జిల్లా గత కొంతకాలం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి పెరాలసిస్ రావడంతో రెండు కాళ్లు పడిపోయి మంచంకే పరిమితమయ్యాడు ఈయనకు భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు ట్రీట్మెంట్ కోసమే ఇప్పటికే చాలా ఖర్చయిందని హాస్పిటల్ ఖర్చులకు కొంత ఆర్థిక సహాయం అందిస్తే ఆరోగ్యాన్ని బాగు చేసుకొని పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటానని సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్ ను రిక్వెస్ట్ చేయడం తొ బిజ్జారం గ్రామంకు వెళ్లి పవులన్న ను పరామర్శించి ఆయనకు టీమ్ ద్వారా 42,300/-రూపాయలు అందజేయడం జరిగింది.

## నల్లవల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం వేడెక్కింది



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 7 తెలంగాణ పత్రిక

గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారం భాగంగా, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పులిమామిడి రాధికారవి ను కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని, పటాన్చెరు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కాటా సునిత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాటా సుధారాణి మాట్లాడుతూ, "నల్లవల్లి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోటీలో ఉన్న వార్డు మెంబర్లు, సర్పంచ్ అభ్యర్థిని గెలిపిస్తే, గెలిచిన సర్పంచ్ గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. గ్రామ సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో సహకరిస్తారు" అని తెలిపారు. అదేవిధంగా నిన్న 6వ వార్డు పోటీదారు పట్నం శివకుమార్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లవల్లి గ్రామ ప్రజలు కాటా సుధారాణికి ధన్యవాదాలు తెలిపారు.

## యువజన సంఘం యువకుల ఆర్థిక సహాయం

**-ఆపదలో తోడుంటామంటున్న యువకులు**



పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్07:(తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన అంబేద్కర్ ఆదర్శ యువజన సంఘం యువకులు ఆదివారం గ్రామంలోని ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. సంఘం వినోద-ప్రభాకర్ దంపతులు ఇటీవల మృతి చెందగా వారిద్దరూ చిన్నారులు దీపిక, అంజలి అనాథలయ్యారు. కాగా వారికి యువజన సంఘం తరపున రూ.4 వేలు అందించారు. అలాగే కుటుంబ పెద్దయిన ఎరుకల ఎల్లయ్య మృతి చెందగా వారి కుటుంబానికి రూ.3 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు వెంకటేశం, ఉపాధ్యక్షుడు కృష్ణ, జనరల్ సెక్రటరీ ప్రసాద్, బాబు, సభ్యులు మచ్చేందర్, భాగయ్య, దశరథ్, శేఖర్, బన్నీ, భాను, శ్రీశైలం, సురేష్, అనిల్, శ్రీకాంత్, స్వామి,జాను తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పరామం లో అలవించిన సాంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 7 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాంప్రదాయ డాన్స్ క్రియేషన్స్ కెనడా నుండి విచ్చేసిన కళాకారులతో కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. స్వజన కూచిపూడి ఆర్ట్ అకాడమీ శ్రీవల్లి వాడపల్లి ఆధ్వర్యం లో శ్రీ అప్రిా కిషన్ తన్వీర్ అరుణ్ శ్రీ కుమార్ అత్రి పురావై వ్యాస్ ,రచన జోషి కళాకారులూ "వివర్త" అనే అంశం పై థేమటిక్ ప్రెసెంటేషన్ ఇచ్చారు శ్రీవల్లి కళాకారులందరిని సత్కరించారు.

## దోమకొండలోప్రచారంలో దూసుకుపోతున్న నరసన్న



కామారెడ్డి, డిసెంబర్ 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ సర్పంచ్ ఐర నీనరసయ్య ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నాడు. ఇంటింటికి తిరుగుతూ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ ఇంటింటికి తిరుగుతూ వేసి తనని గెలిపించి తన సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరుతున్నారు. అవినీతి అక్రమాలకు చోటు లేకుండా తాను ఎదురు నిర్వహిస్తానని తాను గతంలో ఐదేళ్లు సర్పంచిగా పదవీకాలం కొనసాగించాలని సొసైటీ చైర్మన్ పదవి బాధ్యతలు నిర్వహించాలని రాజకీయ అనుభవం ఉన్నందున మరొకసారి అవకాశం తనకి ఇవ్వాలని కోరుతూ ప్రచారంలో ముందుకు వెళు తున్నారు. గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలు భూకబ్జాలను కార్యకర్తలను జరిగిన అవినీతి అక్రమాలను బహిర్గతం చేస్తానని ప్రచారం చేస్తూ ముందుకు వెళ్తున్నారు ఆయన వెంట పద్మశాలి సంఘం ప్రతినిధులు సభ్యులు పెద్దమనుషులు ప్రచారంలో పాల్గొంటున్నారు.

## కోటగిరి సర్పంచ్ ఎన్నికలో ప్రచారంలో పాల్గొన్న పోచారం భాస్కర్ రెడ్డి



తెలంగాణ దినపత్రిక : డిసెంబర్.7

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన మొదటి విడత జిపి ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా కోటగిరి కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల పోటా పోటీగా ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్,, పోచారం భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపర్చినకు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బర్ల మధుకర్ తరుపున గ్రామంలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పోచారం భాస్కర్ రెడ్డిఓటర్ల ఉద్దేశిస్తూ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పారదర్శకంగా పరిపాలన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను గ్రామ అభివృద్ధికి దోహదపడేలా సక్రమంగా వినియోగించడానికి కృషి చేస్తానని, గ్రామ ప్రజల ఆశలను వమ్ము చేయకుండా..గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామంలోని అభివృద్ధి విషయంలో ముందడుగా నడిపిస్తానని పార్టీ బలపరిచిన బర్ల మధుకర్ ఎన్నికల్లో బాల్ గుర్తుకు తమ ఓటు వేసి గ్రామ ప్రజలు గెలిపించాలని, కోరినారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పోచారం భాస్కర్ రెడ్డి,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, బర్ల మధుకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోసం కాదు అభివృద్ధి కోసం పని చేస్తా

- పుల్లూరి శోభారాణి శ్రీనివాస్
- కన్నూర్ లో జోరుగా ఎమ్మెల్యే కౌశిక్ ప్రచారం
- రాబోయేది బీఆర్ఎస్ పాలనే అని హితవ పలికిన కౌశిక్

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబరు 7)

అవకాశం కోసం కాదని కన్నూరు గ్రామ అభివృద్ధి కోసమే తాను సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని కన్నూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ కన్నూర్ సర్పంచ్ అభ్యర్థి పుల్లూరి శోభారాణి శ్రీనివాస్ అన్నారు. ప్రచారంలో భాగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కన్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పుల్లూరి శోభారాణి శ్రీనివాస్ కి మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పూర్తిచేసిన ఘనత కేవలం బీఆర్ఎస్ పార్టీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని ఆయన అన్నారు. కన్నూర్ గ్రామంలో జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ





అధికారంలో ఉన్నప్పుడే జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ గ్రామంలో కూడా వీసమెత్తు పని కూడా చేయలేదని బిజెపి కాంగ్రెస్ పార్టీలని నమ్ముకుంటే మనకు ఏమి అభివృద్ధి కాదని రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. కావున కన్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కన్నూర్ సర్పంచ్ అభ్యర్థి పుల్లూరి శోభారాణి శ్రీనివాస్ బ్యాట్ గుర్తు కి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కౌశిక్ రెడ్డి కన్నూర్ గ్రామ ప్రజల్ని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కన్నూర్ గ్రామ మాజీ సర్పంచ్ పుల్లూరి రామచందర్ రావు, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తక్కల్లపల్లి సంపత్ రావు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసరబోయిన రాజయ్య , మరియు వార్డు మెంబర్ అభ్యర్థులు, మాజీ సర్పంచులు ఉపసర్పంచ్లో సర్పంచులు ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ వార్డు మెంబర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ధనావత్ పోలి సూర్య నాయక్

-జంకు తండ గ్రామపంచాయతీలో గులాబీ జెండా ఎగురవేయాలని.....

-మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 7:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం జంకు తండా గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఈరోజు నుంచి ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి ధనావత్ పోలీ సూర్య నాయక్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి ఓటర్లను అభ్యర్థించి గ్రామ అభివృద్ధిలో సహకరించాలని అదే విధంగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న రెండు పర్యాయాలలో గ్రామాలు అన్నీ కూడా ఎంతో అభివృద్ధి చెంది



పారిశుద్ధ్య విషయంలో గానీ పచ్చదనం విషయంలో గాని పరిశుభ్రత విషయంలో గాని అన్ని రకాలుగా సంపూర్ణ అభివృద్ధిని చెందాయని అదే ఒరవడిని కొనసాగించాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ధనావత్ పోలి ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి



చేరారు. వారికి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలావత్ రవీందర్ నాయక్, బిక్షా నాయక్, రాజ్ కుమార్ నాయక్, శ్రీను నాయక్, సురేష్ నాయక్, మాజీ వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిపించండి

గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా

-ఇండిపెండెంట్ అభ్యర్థి గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి

(తిమ్మాపూర్ మండలం తెలంగాణ పత్రిక ప్రతినిధి)డిసెంబర్-7

రామకృష్ణ కాలనీ గ్రామ పంచాయతీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి పోటీ చేస్తున్నారు. 8వ వార్డు ఉపజ్ఞ హెూమ్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సర్పంచ్ అభ్యర్థి గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి నా లక్ష్యమని గ్రామం లో రోడ్లు,వీధి లైట్లు,మంచి నీటి సమస్యలు,వర్షాకాలంలో రోడ్లపై నీళ్లు నిల్వకుండా,డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తానని,అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషిచేస్తానని,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని 8వ



వార్డు ప్రజలకు తెలియజేశారు.మమ్మల్ని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును గ్రామ సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి అను మమ్నల్ని మరియు 8వ వార్డు అభ్యర్థిగా అసిఫ్ హబీబ్ అను నన్ను భారీ మెజారిటీ



గెలిపించగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి,గ్రామ పెద్దలు తిరుపతి రెడ్డి, కృష్ణా రెడ్డి,కార్యకర్తలు,స్థానిక గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కంది మండలం కాంగ్రెస్ అభ్యర్థులను అందరం కలిసి గెలిపించాలి

సంగారెడ్డి డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లా కంది మండలం ఎర్రనూరు గ్రామంలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో టీజీ ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం, మహిళలకు ఉచిత ఆర్టీసీ రవాణా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేసిందని ఆమె తెలిపారు, అలాగే రైతులకు 500 బోనస్ మరియు సరియైన టైంలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని ఇలాంటి అప్పుడు మహిళలకు



ఇందిరమ్మ చీరలు వంటి పథకాలతో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ఎవరు ఎదురు తిరిగిన కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వారు కలిసి పని చేసుకోవాలి తప్ప పొట్లాడుకోవద్దని ఆమె తెలిపారు జరిగింది. మల్కాపూర్ లో చేసినట్టు రెబల్ అభ్యర్థులకు ప్రోత్సహిస్తే సస్పెండ్ చేస్తామని తెలిపారు. ప్రతివారు ధైర్యంగా కాంగ్రెస్కు అండగా నిలిచి రేవంత్ రెడ్డి సర్కార్ను బలపరిచి మంచి ప్రభుత్వం అమల్లో ఉంది కాబట్టి హైదరాబాద్ కూడా గ్లోబల్ సమ్మిట్ అవుతుంది కాబట్టి మనకు దగ్గరలో హైదరాబాద్ కాబట్టి అనుగుణంగా ఉంటారని అందువల్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎగతాళి చేయకుండా అందరూ ఎన్నుకోవాలని ఆమె తెలియజేశారు.

## రామవరం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా బెల్లపు ఎల్లమ్మ ప్రచారం జోరు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం రామవరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బెల్లపు ఎల్లమ్మ ఇంటింటి ప్రచారం ఈరోజు 7 మరియు.8 వార్డులోజోరు కొనసాగుతోంది.మనఊరి అభివృద్దే ధ్యేయంగా ఊరుకు కావలసిన వసతులు. సౌకర్యాలు కల్పిస్తామని .ప్రభుత్వం నుండి వచ్చే నిధులు ప్రతి ఒక్కరికి వర్తించే విధంగా చేస్తానని ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి మరియు వార్డు నెంబర్ 7.వార్డు గజ్జెల మహేందర్ గౌను గుర్తుకు. మరియు 8.వార్డ్ నెంబర్



దంద్రాకుల యాదగిరి గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని. మన ఊరుకు బస్సు సౌకర్యం లేదు కనుక వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇంటింటి ప్రచారంలో భాగంగా బెల్లపు ఎల్లమ్మ విజ్ఞప్తి చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో కార్యకర్తలు,గ్రామ సీనియర్ నాయకులు గజ్జెల సోమనర్సయ్య.గజ్జెలరామచంద్రు మహిళ ప్రముఖులు వల్లాల స్వరూప గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్ర ప్రశాంత్ రెడ్డి.సిపిఐ నాయకులు కర్ర రవీందర్ రెడ్డి మరియు తోట వెంకటేష్ ఎండి జలీల్ .బాల బోయినసంతోష్ గజ్జెలపెద్దరాజు. గజ్జెలకుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను భారీ మేజార్టీ తో గెలిపించాలి

-ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

పాపన్నపేట ప్రతినిధి డిసెంబర్07: (తెలంగాణ పత్రిక)

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రజలను కోరారు. ఆదివారం పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లాపూర్, శానాయిపల్లి, పోడ్చన్ పల్లి తండా, నాగ్సాన్ పల్లి, శేరిపల్లి, కొడుపాక, గాజులగూడెం, ఎనికే పల్లి, సీతానగరం, బాచారం, అర్కెల, నార్సింగి తదితర గ్రామాలలో ఆయన పర్యటించి పార్టీ అభ్యర్థుల పక్షాన ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ, గత పాలకులు మెదక్ నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని, అయితే ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రైతుల కోసం రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇళ్లు లేని



నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కొత్త కార్డుల జారీ, ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ



సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రోహిత్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, భూమయ్య, నర్సింలు, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బైకు అదుపు తప్పి మృతి చెందిన నవీన్

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 7




ఆత్మకూర్ మండల పరిధిలోని కానపురం సమీపంలో భాగ్యలక్ష్మి రైస్ మిల్ పక్కన ఉన్న కరెంటు పోలుకు నవీను అనే వ్యక్తి బైకు అదుపుతప్పి కరెంటు పోలుకు ఢీకొట్టడంతో అక్కడికక్కడే నవీను మృతి చెందాడు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు వివరాల్లోకి వెళితే నర్వ మండలానికి చెందిన నవీన్ తండ్రి నారాయణ అని తెలిసింది మిగతా వివరాలు తెలియాల్సి ఉంది విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# శీతాకాలంలో మీ కాలేయాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

చలికాలంలో ముఖ్యంగా శరీర జీవక్రియ మందగిస్తుంది.. ఇది కాలేయం (లివర్) పనిభారాన్ని పెంచుతుంది. ఈ సమయంలో మీ ఆహారాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల కొవ్వు పేరుకుపోవడం, వాపు, జీర్ణ సమస్యలు వస్తాయి. ఇంకా, తగినంత నీరు తీసుకోకపోవడం, ఆహారంలో ఫైబర్ లేకపోవడం కూడా కాలేయాన్ని బలహీనపరుస్తుంది. అందువల్ల, ఈ సీజన్‌లో సమతుల్య ఆహారాన్ని నిర్వహించడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని చేర్చడం చాలా ముఖ్యం. శీతాకాలంలో మీ కాలేయం కాపాడుకునేందుకు ఆహారాన్ని జాగ్రత్తగా చూసుకోవడం మరింత కీలకం.. అధికంగా వేయించిన ఆహారాలు, అధిక చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాలు కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతాయి. ఇది కాలేయం తనను తాను శుభ్రపరచుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. ఇది శరీరంలో వాపును పెంచుతుంది. రెడ్ మీట్ (ఎర్ర మాంసం), అధిక నూనెతో కూడిన ఆహారాలు తినడం కాలేయానికి హాని కలిగిస్తుంది. అలాగే.. అధికంగా జ్యూస్‌లు %-% డ్రింక్స్ తాగడం, ప్యాక్ చేసిన స్నాక్స్ లేదా ఇన్‌స్టంట్ ఫుడ్ (తక్షణ ఆహారం) తీసుకుంటారు.. ఇవి కాలేయానికి హానికరం. ఇది రక్తంలో చక్కెరను పెంచుతుంది.. అలాగే.. కాలేయంలో కొవ్వు పేరుకుపోయే ప్రమాదాన్ని



పెంచుతుంది. కాబట్టి, ఈ శీతాకాలంలో కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఏ ఆహారాలు తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.. శీతాకాలంలో కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే ఏమి తినాలి? శీతాకాలంలో ఆరోగ్యకరమైన కాలేయాన్ని నిర్వహించడానికి మీ ఆహారంలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు - ఆరోగ్యకరమైన కొవ్వులను చేర్చడం చాలా అవసరమని ఢిల్లీలోని హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి వివరిస్తున్నారు. పాలకూర, బ్రోకలీ, ఆస్పరాగస్ వంటి ఆకుపచ్చ కూరగాయలు కాలేయాన్ని నిర్విషీకరణ చేయడానికి, వాపును తగ్గించడానికి సహాయపడతాయి. ఆపిల్, నారింజ, బొప్పాయి వంటి పండ్లు కాలేయాన్ని శుభ్రపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి ప్రయోజనకరంగా ఉంటాయి.

# ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి..



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవడం మంచిది.. అయితే.. మన శరీరానికి మేలు చేసే వాటిలో పుదీనా ఒకటి.. దీనిలో ఆరోగ్యాన్ని కాపాడే ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ-డయాబెటిక్ గుణాలు.. మనల్ని మరింత ఆరోగ్యవంతంగా మారుస్తాయి.. అయితే.. రాత్రి పూట పడుకునే ముందు పుదీనా టీ తాగితే.. ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పుదీనాలో మానసిక స్థితిని మెరుగుపరిచే.. ఒత్తిడిని తగ్గించే అనేక పోషకాలు ఉన్నాయి. పడుకునే ముందు పుదీనా టీ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. పుదీనా టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు: జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది: పుదీనాలో సహజ యాంటిస్పాస్మోడిక్ లక్షణాలు ఉన్నాయి.. ఇవి జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించడానికి సహాయపడతాయి. ఇది గ్యాస్, ఉబ్బరం %-% అజీర్ణాన్ని తగ్గిస్తుంది.. ఇవి రోజంతా సక్రమంగా తినకపోవడం వల్ల రాత్రిపూట తరచుగా తీవ్రమవుతాయి. ఒక అధ్యయనంలో పుదీనా నూనె ప్రకోప ప్రేగు సిండ్రోమ్ లక్షణాలను గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. నిద్రకు సహాయపడుతుంది : పుదీనా సహజంగా కెఫిన్ లేనిది.. దాని సువాసన మనస్సును ప్రశాంతపరుస్తుంది. పుదీనా టీ శరీరం, మనస్సును విశ్రాంతి తీసుకునేలా చేయడం ద్వారా, కండరాల ఉద్రిక్తతను తగ్గిస్తుంది. అంతేకాకుండా జీర్ణక్రియకు సహాయపడటం ద్వారా నిద్రను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. పడుకునే ముందు దీనిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థలోని అసౌకర్యాన్ని తగ్గించడంతోపాటు.. నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: పుదీనా టీ సువాసన, సహజ ఉపశమన లక్షణాలు ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి.. ప్రశాంతతను కలిగిస్తాయి. పుదీనా సువాసన నాడీ వ్యవస్థపై శాంతపరిచే ప్రభావాన్ని చూపుతుంది.. దీనిని క్రమం తప్పకుండా తీసుకుంటే, రోజంతా ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. శ్వాసను తాజాగా చేస్తుంది: పుదీనాలోని సహజ యాంటీ బాక్టీరియల్ లక్షణాలు దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రిపూట దీనిని తాగడం వల్ల మీ నోరు ఉదయం వరకు తాజాగా ఉంటుంది. పుదీనా టీ ఎలా తయారు చేయాలి? పుదీనా టీ తయారు చేయడానికి, పుదీనా ఆకులను నీటితో శుభ్రం చేసుకోండి. ఒక పాన్‌లో నీటిని తీసుకోండి.. దానిలో పుదీనా ఆకులను జోడించండి. 5 నుండి 10 నిమిషాలు నానబెట్టండి. లేదా మరిగించండి.. నీరు మరిగిన తర్వాత, దానిని వడకట్టి, ఒక కప్పులో తాజా నిమ్మరసం జోడించి తాగండి..

# ప్రతీ ఇంట్లో వంటగ్యాస్ అనేది అవసరం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

PM Ujjwala Yojana వంటగ్యాస్ లేనిది వంటిట్లో ఏ పని కూడా ముందుకు కదలదు. వీటి ధరలు కూడా సామాన్యులకు భారంగా మారాయి. సిలిండర్ ధర రూ.900 వరకు ఉండటంతో రోజూవారీ కూలీ చేసుకునే బ్రతికేవారికి అది గుడిబండగా మారింది. దీంతో సామాన్యులకు భారం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత గ్యాస్ సిలిండర్లు లేదా రూ.500కే సిలిండర్ వంటి పథకాలు అమలు చేస్తున్నాయి. వీటి వల్ల సామాన్య ప్రజలకు వంట గ్యాస్‌పై పెట్టే ఖర్చు తగ్గి ప్రయోజనం జరుగుతుంది. అందులో భాగంగా పేద ప్రజలకు తక్కువ ధరకు వంట గ్యాస్ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం వివరాలు ఏంటో చూద్దాం. పీఎం ఉజ్వల యోజన పేద కుటుంబాలు కూడా వంట గ్యాస్ ఉపయోగించాలనే ఉద్దేశంతో కేంద్రం 2016 మే1న ఈ పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్‌ను అందిస్తున్నారు. అలాగే వీరికి రూ.550కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నారు. ఇలా ఏడాదికి 12 సిలిండర్ల వరకు వరకు సబ్సిడీపై ఇస్తున్నారు. అలాగే ఇతర వస్తువులు కూడా ఉచితంగా అందిస్తున్నారు.



ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ స్కీమ్ ద్వారా 12 కోట్లకుపైగా ప్రజలు లబ్ది పొందుతున్నారు. అర్హతలు ఇవే మహిళలు మాత్రమే ఈ పథకానికి అర్హులు. మహిళ భారత పౌరురాలు అయి ఉండాలి. వయస్సు 18 సంవత్సరాల కంటే ఎక్కువ ఉండాలి. బీపీఎల్ కుటుంబం అయి ఉండాలి. ఇక పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్, అంత్యోదయ అన్న యోజన లబ్దిదారులుగా ఉండాలి. ఇక షెడ్యూల్డ్ కులాలు లేదా తెగలకు చెందినవారై ఉండాలి.

## రుద్రాక్ష ధరించడానికి కఠినమైన నియమాలు లేకపోయినా, దానిని భక్తితో, జాగరూకతతో చూసుకోవడం ఆచారం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఇవి రక్షణ, ఆధ్యాత్మిక సమతుల్యతను అందిస్తాయి. శివుడితో దీనికి ఉన్న అనుబంధం దీని ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. ఒకొక్క ముఖి ఒకొక్క శక్తిని సూచిస్తుంది. రుద్రాక్షను ధరించడం వెనుక ఉన్న లోతైన ఆధ్యాత్మిక ఉద్దేశం ఏమిటో, అది భక్తులకు ఎలా సహాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. రుద్రాక్ష హిందూ ఆధ్యాత్మికతలో గొప్ప స్థానం కలిగి ఉంది. ఇది కేవలం ఒక పూస కాదు, దైవిక శక్తి, అంతర్గత బలానికి చిహ్నం. దీనిని శివుడితో ముడిపెడతారు. పురాణాల ప్రకారం, రుద్రాక్ష శివుడి కన్నీటి బిందువుల నుండి పుట్టింది. శివుడి కన్నీళ్లు భూమిపై పడి, రుద్రాక్ష చెట్లు పెరిగాయి. ఆ తరువాత వాటి కాయలు గట్టి పూసలుగా మారాయి. రుద్ర పదం శివుడి నుండి వచ్చింది. అక్ష అంటే కళ్ళు లేదా కన్నీటి బిందువులు అని అర్థం. ఆధ్యాత్మిక ప్రయోజనాలు చాలా మందికి, రుద్రాక్ష కేవలం ఆభరణం కాదు. ఇది రక్షణ, ఆధ్యాత్మిక సమతుల్యతను అందించే పవిత్రమైన వస్తువు. ఈ రుద్రాక్ష పూసలు ధరించడం వలన మానసిక



ప్రశాంతత లభిస్తుంది. ఒత్తిడి తగ్గుతుంది, ధ్యానానికి బాగా సహాయపడుతుంది అని నమ్మకం. శివుడితో దీని అనుబంధం దీని ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. రుద్రాక్ష ధారణ, జాగ్రత్తలుదీని ప్రాముఖ్యత కారణంగా చాలా మంది ఈ పూసలను అత్యంత శ్రద్ధతో చూసుకుంటారు. కొందరు స్నానం చేసిన తరువాత ధరించి, పడుకునే ముందు తీసివేస్తారు. మరికొందరు దీనిని ధరించినప్పుడు మాంసం, మద్యం తీసుకోకుండా ఉంటారు. ఈ చర్యలు ఎవరికీ కఠినమైన నియమాలు కావు. కానీ దీనిని ధరించే ఉద్దేశం పట్ల స్పృహతో, ఏకాగ్రతతో ఉండటం ముఖ్యం. రుద్రాక్ష రకాలు (ముఖాలు) రుద్రాక్ష పూసలను వాటి రకాలు లేదా ముఖులుగా వర్గీకరిస్తారు. ముఖి అనేది పూసపై సహజంగా ఉండే గీతల సంఖ్యను బట్టి ఉంటుంది. సాధారణంగా 21 ప్రధాన రకాల గురించి చెబుతారు. ప్రతి ముఖికి ఒక నిర్దిష్ట అర్థం, శక్తి ఉంటాయి. కాబట్టి, ప్రజలు తమ అవసరాన్ని బట్టి వాటిని ఎంచుకుంటారు. ఏక ముఖి : ఇది ఆధ్యాత్మిక జాగృతికి చిహ్నం. పంచ ముఖి : ఇది మంచి ఆరోగ్యం, సామరస్యాన్ని సూచిస్తుంది. నవ ముఖి : ఇది ధైర్యం, దుర్గా దేవి అనుగ్రహం శక్తి కలయికగా భావిస్తారు. చాలా మందికి, రుద్రాక్ష పూస ధ్యానంలో, ప్రార్థనలో లేదా సాధారణ జీవితంలో ఎల్లప్పుడూ తోడుగా ఉండే ఒక వ్యక్తిగత చిహ్నంగా మారుతుంది. విశ్వాసం, శక్తి, అలవాటు, లేదా సౌకర్యం కారణం ఏదైనా కావచ్చు, దీని వెనుక ఉన్న ఉద్దేశమే ముఖ్యమైన అంశం. ఆధ్యాత్మిక ప్రయాణంలో రుద్రాక్షను అవగాహనతో ధరించి, దానిని జాగ్రత్తగా చూసుకోవాలి అని నమ్మకం. గమనిక: ఈ కథనం రుద్రాక్ష ఆధ్యాత్మిక, సాంప్రదాయ నమ్మకాలపై ఆధారపడింది. వ్యక్తిగత విశ్వాసాలు, ఆచారాలు వేరుగా ఉండవచ్చు. ఇది కేవలం ఇంటర్నెట్ లో లభించిన సమాచారం ఆధారంగా ఇచ్చినది మాత్రమే అని గ్రహించగలరు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు



తెలంగాణ పత్రిక

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి(కోడ్) అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 17 వరకు గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## పంచాయతీ ఎన్నికల బరిలో 95 ఏళ్ల నవ యువకుడు..

తెలంగాణ పత్రిక



సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కువగా యువకులు పోటీ చేస్తున్నారు. యువకులు రాజకీయాల్లోకి రావాలి అని చాలా మంది చెబుతున్నారు కూడా. కానీ 95 ఏళ్ల వ్యక్తి మాత్రం.. తాను యువతతో పాటు పోటీపడతా అంటూ సర్పంచ్ ఎన్నికల బరిలో నిల్చున్నాడు. పంచాయతీ ఎన్నికల్లో యువతను ఢీ కొట్టేందుకు 95 ఏళ్ల నవ యువకుడు బరిలోకి దిగాడు. ఆ నవ యువకుడు ఎక్కడ పోటీ చేస్తున్నాడో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. తెలంగాణలో ఎక్కడ చూసినా గ్రామ సర్పంచ్ ఎన్నికల హడావిడి కనిపిస్తోంది.. సూర్యాపేట జిల్లా నాగారం గ్రామ పంచాయతీ జనరల్ రిజర్వ్ అయింది. ఈ గ్రామానికి చెందిన 95 ఏళ్ల గుంటకండ్ల రామ చంద్రారెడ్డి సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు.రామ చంద్రారెడ్డి. రాష్ట్రంలో అత్యధిక వయస్సు కలిగిన సర్పంచ్ పదవి అభ్యర్థిగా రికార్డులకు ఎక్కారు. యువత రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్న సమయంలో.. తనకు వయసుతో సంబంధం లేదని, యువకుల కంటే ఎక్కువ ఉత్సాహంగా నేను పనిచేస్తానని 95 ఏళ్ల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు





తెలంగాణ పత్రిక

జిల్లా కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ సభ్యులు, రాచకొండ శ్రీనివాస్ గృహప్రవేశం ఆదివారం తెల్లవారుజామున నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించగా ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్కొప్పుల వేణ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ తో పాటు సుధాకర్ పివిసి డైరెక్టర్ మీలా వాసుదేవ్, మాజీ కౌన్సిలర్ కక్కిరే ని శ్రీనివాస్ గుప్త లు హాజరయ్యారు.

## హిజ్రాల దీవెనను ఎందుకు తీసుకుంటారు? పురాణాల్లో ఏం చెప్పబడింది?

తెలంగాణ పత్రిక

ఇటీవల ఒక వ్యక్తి గృహప్రవేశం చేసే సమయంలో హిజ్రాలు వచ్చి డబ్బులు అడిగారని.. ఇవ్వకపోతే దాడి చేశారని ఆ వ్యక్తి ఆరోపించాడు. అందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. అయితే వాస్తవానికి ఏవైనా శుభకార్యాలు నిర్వహించేటప్పుడు ప్రస్తుత కాలంలో హిజ్రాలను ప్రత్యేకంగా ఆహ్వాని స్తున్నారు. వారితోనే కార్యాలను ప్రారంభిస్తున్నారు. అంతేకాకుండా వారి నుంచి దీవెనలను తీసుకుం టున్నారు. మిగతా వారి కంటే హిజ్రాల దీవెన ఎంతో ఉత్తమమైనదని కొందరు భావిస్తుంటారు. పుట్టిన బిడ్డ నుంచి పెళ్లి అయినా కొత్త దంపతులు, కొత్త ఇల్లు వంటి శుభకార్యాలు నిర్వహించినప్పుడు వీరి దీవెన ఎంతో శుభప్రదం అని అనుకుంటారు. అయితే వీరి దీవెన ఇంత ఉత్తమమైనది కావడానికి కారణం ఏంటి? అందుకు గల పురాణ కథ ఏదైనా ఉందా? సమాజంలో స్త్రీలు, పురుషులు అనే రెండు లింగ భేదాలు కాకుండా మరో రకమైన వారిని హిజ్రాలు అని పిలుస్తుంటారు. వీరి ప్రవర్తన సాధారణ వ్యక్తుల కంటే భిన్నంగా ఉంటుంది. అయితే అనుకోకుండా వారి శరీరంలో జరిగిన మార్పుల తోనే వారు ప్రత్యేకంగా మారుతారు. సాధారణ వ్యక్తుల్లో



మంచివారు, చెడ్డవారు ఉన్నట్లే.. హిజ్రాల్లో కూడా మంచివారు, చెడ్డవారు ఉన్నారు. మంచివారు మనస్ఫూర్తిగా దీవిస్తే వారు ఎంతో ఉన్నత స్థితికి చేరుతారని భావిస్తారు. అందుకే వారు ఎక్కడ కలిసినా వారితో దీవెనలను అందుకోవడానికి చాలామంది ఆసక్తి చూపుతారు. అయితే హిజ్రాల దీవెన వెనుక ఒక పురాణ కథ ఉంది. దీని ఆధారంగానే హిజ్రాల దీవెన ఎంతో ఉత్తమమైనది అని భావిస్తున్నారు. ఇంతకీ ఆ కథ ఏంటంటే? రామాయణంలో రాముడు 14 ఏళ్ల పాటు వనవాసం వెళ్లిన విషయం తెలిసిందే. రాముడు అడవికి వెళ్లేటప్పుడు అతనితో ఊరు ప్రజలు వెంట వెళ్లారు. వీరిలో హిజ్రాలు కూడా ఉంటారు. అయితే కొంత దూరం వెళ్లిన తర్వాత రాముడు వాళ్ళందరినీ ఇంటికి వెళ్ళమని చెబుతాడు. వీరిలో కొంతమంది తిరిగి వెళ్లారు. కానీ హిజ్రాలు మాత్రం రాముడు తిరిగి వచ్చేవరకు అక్కడే కాలం గడుపుతారు. అలా రాముడు తిరిగి వచ్చేసరికి అక్కడే ఉన్న హిజ్రాల భక్తిని చూసి ఎంతో మెచ్చుకుంటాడు. దీంతో వారికి ఒక దీవెనలు ఇస్తాడు. మీరు ఎంతో ఉత్తమమైన భక్తితో కలిగి ఉన్నారు.. అందువల్ల మీ దీవెనలు ఎంతో శుభప్రదంగా ఉంటాయని వరం ఇచ్చాడని పురాణాల్లో చెప్పబడింది. అలా హిజ్రాలు ఎవరికైనా మంచి జరగాలని కోరుకుంటే తప్పకుండా జరుగుతుందని అంటూ ఉంటారు. అయితే హిజ్రాల గురించి చరిత్ర పుటల్లో కూడా ఉంది. మొగల్ సామ్రాజ్యంలో హిజ్రాలు రక్షకులుగా ఉండేవారు. వీరికి కొన్ని ప్రత్యేకంగా గదులను ఏర్పాటు చేసేవారు. రాజ కుటుంబానికి సంబంధించిన పిల్లలను బాగా చూసుకునే బాధ్యతను రాజులు వీరికి అప్పగించేవారు. అలాగే ప్రసవం తర్వాత తల్లులు, పిల్లలను రక్షించడం.. శుభ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి వల్ల వీరికి గుర్తింపు వచ్చింది. అయితే హిజ్రాలు మంచి మనసుతో దీవిస్తే శుభం జరుగుతుంది.. కానీ వారు చెడు దృష్టితో చూస్తే తీవ్రమైన నష్టం జరుగుతుందని చాలామంది భావిస్తూ ఉంటారు.

## ఒక్కసారి ఛాన్స్ ఇచ్చి చూడండి మార్పేంటో చూపిస్తా..





- పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటాం..
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎలకేటి భరత్

తెలంగాణ పత్రిక

ఒకసారి ఛాన్స్ ఇచ్చి చూడండి పుట్టిన ఊరు రణం తీర్చుకుంటా, మార్పు అంటే ఏమిటో మీ కండ్ల ముందే చూపిస్తానని లక్ష్మీదేవిగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎలకేటి భరత్ అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులతో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ... నేను పుట్టిన గడ్డకు రుణం తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలని, ఒక్కసారి సర్పంచిగా నన్ను ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధిని మీ కండ్లకు చూపిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఎవరైనా ఇలానే మాట్లాడతారని అనుకోవద్దు, ఒక్కసారి నన్ను ఆశీర్వదించి చూడండి మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎలా నిలబెట్టుకుంటానో మీరే చూస్తారు కదా అన్నారు.. అందరూ నాయకులు వేరు నేను వేరు నేనేదో ఊరుని అడ్డం పెట్టుకొని సంపాదించాలని ఉద్దేశంతో ఈ అవకాశాన్ని అడగడం లేదన్నారు.. నేను చిన్నప్పటి నుండి చూస్తున్నా గ్రామంలో చేయవలసినటువంటి అభివృద్ధి ఇప్పటికీ అలానే ఉండిపోతుంది అన్నారు. అప్పుడప్పుడు నాకు మనసుకు అనిపిస్తూ ఉంటుంది గెలుస్తారు అభివృద్ధిని మర్చిపోతారు ఎందుకు అని అనిపిస్తుంది.. నేను సర్పంచిగా ఉంటే గ్రామంలో ఎలా అభివృద్ధి చేయాలో అనుకున్నాను అంతకు మించి అభివృద్ధిని చూపిస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు..

## చనిపోతూ.. ఎనిమిది మందికి ప్రాణదానం

తెలంగాణ పత్రిక

పొట్టచేత పట్టుకుని కూలీ పని చేసుకుంటూ ముగ్గురు చిన్నారులను ఉన్నతులను చేయాలని కలలు కన్న ఆ యువకుని కలలు కన్నీటి సంద్రంలో కలిసిపోయాయి. హైదరాబాద్ మహానగరంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తూ ప్రభుత్వ హాస్టళ్లలలో చిన్నారులను చదివిస్తూ ఆర్థికంగా స్థిరపడి చిన్నారులకు మంచి భవిష్యత్ ఇవ్వలనుకున్న యువకుడు అర్థాంతరంగా తనువు చాలించాడు. సూర్యాపేట మండలం పిన్నాయి పాలెం గ్రామానికి చెందిన చింత మధుసూధన్(35) ఈనెల 3న హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్‌కు గురైయ్యారు. కుటుంబ సభ్యులు పెద్ద దిక్కు కోల్ ్పయాడనే తీరని శోకం లో సైతం ఎనిమిది మందికి ప్రాణ దానం చేసేలా జీవన్ ధాన్ సంస్థ ద్వారా అవయవ దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబ పెద్ద మృతి చెందడంతో ఆయన భార్య , ముగ్గురు పిల్లలు అనాథలైయ్యారని, ఆ ముగ్గురు పిల్లలను చదివించేందుకు దాతలు ముందుకు రావాలని కుటుంబ సభ్యులు రోధిస్తూ వేడుకున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. సూర్యాపేట మండలం పిన్నాయిపాలెం గ్రామానికి చెందిన చింత నర్సయ్యలది పేద కుటుంబం. దీంతో



నర్సయ్య ముగ్గురు కుమారులు చింత శ్రీను, మధుసూదన్, సైదులులు వివాహాల అనంతరం హైదరాబాద్‌లో కూలీ పనికి వెళ్లి స్థిరపడ్డారు. బాటసింగారం ప్రాంతంలో స్థిర పడ్డ మధుసూదన్ వాచ్‌మెన్‌గా పనిచేస్తుండగా ఆయన భార్య సమీపంలోని గృహాల్లో పనిచేస్తూ కుటుంబాన్ని వెళ్లదీస్తున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు కాగా ఇద్దరు కుమారులను దేశ్‌ముఖ్ గ్రామంలోని ప్రభు త్వ హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నారు. చిన్నారులు అనారోగ్యానికి గురైయ్యారని హాస్టల్ నుండి మధుసూదన్‌కు ఫోన్ చేయడంతో ఈనెల 3న హాస్టల్‌కు వెళ్లే క్రమంలో రోడ్డు ప్ర మాదం జరిగింది. వెంటనే మధుసూదన్‌ను ఎల్‌బీనగర్ కామినేని హాస్పటల్‌కు తరలించి వైద్యం అందించగా బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. వైద్యుల సూచన మేరకు జీవన్‌ధాన్ సంస్థ ద్వారా కుటుంబ సభ్యులు మధుసూదన్ కండ్ల , కిడ్నీలు, లివర్, గుండె, క్లోమ గ్రంథి, ఊపిరితిత్తులు దానం చేశారు. పిన్నాయి పాలెంలో విషాద ఛాయలు ఆర్థికంగా ఉన్నతస్థితికి చేరుకోవాలని కుటుంబ సభ్యులను, గ్రామాని ్న విడిచి హైదరాబాద్‌లో పని చేసుకుంటూ రోడ్డు ప్రమాదంలో మధుసూదన్ మృతిచెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్నారుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని కలలు కని హైదరాబాద్ వెళ్లి శవంగా తిరిగి రావడం తో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గుండెలవిసేలా రోధించారు. చిన్నారుల విద్యోన్నతికి దాతలు ముందుకు రావాలి... గ్రామంలో ఆర్థిక భరోసా లేక పట్నం బాట పట్టి మధ్యలోనే మధుసూదన్ తనువు చాలించడంతో ముగ్గురు చిన్నారుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. చనిపోతూ ఎనిమిది మందికి ప్రాణదానం చేసిన ప్రాణదాత చిన్నారులకు విద్యాదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు. దాతృత్వం చేయదలచిన దాతలు మృతుని సోదరుడు చింత కృష్ణ ఫోన్‌పే నంబర్ 8096509454కు సంప్రదించాలని కోరారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143